తిలక్ జీవితం
—3-వ పేజీ

హిందూమహాసభ
కర్తవ్య వివరణ
—2-వ పేజీ

316296

ఆంధ్రపత్రిక.

రాష్ట్ర ఎరుకల సభ
—4-వ పేజీ

రెస్పాన్సివ్ కోఆపరేషన్
సిద్ధాంతం
—3-వ పేజీ

The Andhra Patrika, Madras. | Regd. No 1118. | Vol 32 | WEDNESDAY. 1st August, 1945. | No. 103 | వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

జపాన్‌మీద విజృంభణకు సన్నాహములు

పదివేల విమానాల ప్రయోగింపసంకల్పం

లోకమాన్య తిలకు వర్ధంతి

బొంబాయిలో ఉత్సవాలు

సర్ ఫిరోజ్‌షా మెహతా జయంతి

బొంబాయి, జూలై 30 1930 ఆగస్టు నెల 1 తేదీని కీర్తిశేషులైన లోకమాన్య బాలగంగాధరతిలకు మహాశయుడు నిర్యాణము పొందినదినము అందువల్ల రేపు ఆగస్టు 1 తేదిని బొంబాయిలో తిలకు వర్ధంతిసభలు జరుపరు "స్వరాజ్యము మన జన్మహక్కు" అనే సందేశమును భారతీయుల కొరకుగన మహనీయుడు మరణించినదినమందు ఆనాడే సర్ ఫిరోజ్‌షా మెహతాగారి జన్మదినోత్సవమై యున్నది త్రిలకున్ను, మెహతాగారున్ను ప్రారంభ కాంగ్రెసు నాయకులలో చేరినవారు

తిలకు వర్ధంతి యున్ను, మెహతా జయంతి యున్ను జరుపుటకు బొంబాయిలో పెద్ద కార్యక్రమము ఏర్పాటు చేయబడుచున్నది ఫిరోజ్‌షా మెహతాగారి జయంత్యుత్సవమును జరుపుటకు బొంబాయి కార్పొరేషనుకూడా పాల్గొనుచున్నది బొంబాయి నగరాభివృద్ధికి మెహతాగారు చాలా పాటుపడియుండిరి

ఆగస్టు 1 తేదీని జాతీయపతాకారోహణము తిలకు సంస్మరణార్థంగా బొంబాయిలో జరుగును

తిలకు విగ్రహమునకు బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంటు నరీమాన్ టి మాట్లాడుగారు పూలహారం వేస్తారు, మెహతాగారి జన్మదిన శతవార్షికోత్సవములు ఆగస్టు 4 తేదీనుంచి ప్రారంభింపబడును మెహతాగారి విగ్రహమునకు పూలమాలను కార్పొరేషను మేయరు వేస్తారు జాతీయపతాకారోహణం, జరుగును

బహిరంగసభలో సి రాజగోపాలాచారిగారు ఉపన్యసిస్తారు

సిట్టాంగ్ మలుపులోయింగాంతశత్రు ప్రతిఘటన

క్యాండి, జూలై 30 నేటి ఆగ్నేయ ఆసియా యుద్ధ కార్యాలయ ప్రకటన యిట్లు తెలుపుచున్నది

బాంగ్‌కాంక్ యొక్క ప్రధాన రైల్వే స్టేషను నిన్నటి రోజున విమానాలచే బాంబుచేయబడెను కొన్ని రైలుపెట్టెలు పట్టాలు తొలిగాయి చాలాచోట్లలో రైలుమార్గం పాడైనది సిట్టాంగ్ ప్రాంతంలోని పెట్టసేనలకు సహాయ్యంగా మిత్రవిమానాలు శత్రువులమీద దాడులు సాగించి ధ్వంసంచేశాయి న్యాంగ్‌కాషీ ప్రాంతంలోను కుంజీకి వద్దనుశత్రుఆక్రమిత గ్రామాలపై బాంబులు వేయబడినవి 160 మంది జపాన్ సైనికులు గల ఒక పార్టీలో అనేకులు చనిపోయారు మాండలే రంగూను రోడ్డుకును, సిట్టాంగ్ నదికిని మధ్య గలవు. దేశంలో మిగిలియుంటే శత్రుబలాల నిర్మూలన కార్యం సాగుచున్నది కొన్ని గ్రామాలలో గల శత్రుబలాలు కొంత పట్టుదలతో ప్రతిఘటిస్తున్నారు

పదివేల విమానాల ప్రయోగింపసంకల్పం

సింగపూర్ దాడికి బ్రిటిష్ నౌకలఏర్పాటు

హిందూమహాసముద్రంలో సంచలనం

సాన్ ఫ్రాన్సిస్కో, జూలై 30 జపాను దీవులలో దండయాత్ర జరుగుటకు ముందు అక్కడి రక్షణలను ముంగుగా శిథిలం చేసి నిరుపయోగం చేసే నిమిత్తం 10 వేల మిత్ర విమానాలు ద్వీపములు జరుపటానికి సిద్ధంగా నున్నవని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ఏకకాలంలో యిన్ని విమానాలు జపానుమీద దెబ్బతీస్తే ఆచర్యలవల్ల జపానుకు ఎంత నష్టం కలిగింపవచ్చునో ఊహించవచ్చు

బలమైన బ్రిటిషు అమెరికన్ నౌకాదళము హోన్షూ దక్షిణ కోస్తా మీద 3 గంటలు 15 నిమిషములపాటు ఎట్టి ప్రతిఘటన లేకుండా జపాను పారిశ్రామిక కేంద్రాలపై వెయ్యి టన్నులకు పైగా మందుగుండును వర్షించి యీ వాళ్ళ ఉదయం మరలు చుంటేగా, బ్రిటిషు తూర్పు ఇండీస్ నౌకాదళానికి చెందిన మరికొన్ని పెద్ద యుద్ధనౌకలు కూడా మూడు రోజుల పాటు సింగపూరు మార్గాన నుండే నీటి గనులను ధ్వంసంచేసి తిరిగి వచ్చాయి

నీటిగనులను ధ్వంసం చేస్తూ తమ దారిని బాగుచేసుకొనే నిమిత్తం యీవిధంగా తూర్పు యిండీస్ దళం మలాకా జలసంధి దాకా రావడం, మలయాపై ముందుజరుగబోయే దండయాత్రకు యిది నిజంగా గస్తీ చర్యగా ఎంచవచ్చునని జపాన్ వార్తా సంఘం చెప్పింది.

హిందూమహాసముద్రంలో "క్వీన్ ఎలిజెబెత్" "రిజానా" 'రిచిల్యూ' "పంచమ జార్జి" మొదలగు పెద్దయుద్ధ నౌకలు ఎనిమిది బలమైన విమాన వాహక నౌకలు ఉద్ధృతంతో వ్యవహరిస్తున్నా యనియు ఒకపుడు యీ యుద్ధనౌకలు మలయాకు 4 మైళ్ల దూరంలో కూడా వచ్చాయనియు పైవార్తాసంఘం ప్రకటిస్తున్నది

• సింగపూరుదారి చదును చేస్తున్నయి.

క్యాండి జూలై 30 బ్రిటిష్ తూర్పు ఇండీస్ నౌకాదళము విమానాలు మూడు రోజులపాటు కడు ఉధృతంతో వ్యవహరిస్తూ సింగపూరు మార్గాన నన్న నీటిగనులను తిన్నగా తుడిచివేసి మార్గము చదును చేస్తున్నవి ఈ నర్యలు దక్షిణ సయాం కోస్తాను సమీపంలో గల ప్యూకెట్ దీవికి ఆవలగా జరిగాయి ఈ ప్యూకెటుదీవిలో విత్రబలాలు దిగాయని జపానువార్తా సంఘం యిటీవల వ్యత్యాసంగా ప్రకటించియుండెను బ్రిటిషు నౌకాదళం లో మందుగనులను తుడిచే నౌకలు నుండినవి. అవి మలాకా జలసంధి మార్గాన యుండిన మందుగనులను బేగంచి సింగపూరుకు పోయేందుకు మార్గమును బాగుచేసెను. జపాను విమానాలు మన నౌకల పై దెబ్బ తీయుటకు చేసిన ప్రయత్నాలు విఫలమైనవి రెండు ఆత్మవిధ్వంసక శత్రువిమానాలు అమీర్ అనే విమానవాహక నౌకను ముంచటానికి యత్నించినవిగాని గురి తప్పిపోయింది. మొత్తం మీద 8 జపాన్ విమానాలు ధ్వంసమయి 5 పాడైనవి జపాన్ ఆత్మవిధ్వంసవిమానాలు యీ ప్రాంతంలో కన్పించుచుం యిదియే మొదటిసారి

మిత్రవిమానాలు క్రాధూసంధిమీదుగా తూర్పుకోస్తాలో గల సింగోరాకు వెళ్లి సయాం ఆహాతమునుండి అనేక శత్రునావలను తనలపెట్టినవి సయాం రైలుమార్గం మీదకూడా విస్తారం విమానదాడులు జరిగాయి 60 రైలుపెట్టె 15 ఇంజనులకు దెబ్బ తగిలాయి.

బ్రహ్మాండ విమానదళం సిద్ధంగా నున్నది

జపానుపై దండయాత్రకుగాను దారితీయటానికి 8,000 పైగా మిత్రవిమానాలు అక్కడక్కడ వైమానిక కేంద్రాలలో ఆయత్తమై యున్నవట సుమారు 1,500 విమానాలు, విమానవాహక నౌకలలో సిద్ధంగా నున్నవి

వెయ్యికైపైగా అమెరికన్ గాలికోట విమానాలు త్వరలో జపానుమీద దెబ్బతీయనునియు, గాలికోట విమానాలసంఖ్య యిరుమడింపబడునునియు, వైమానికోద్యోగి జనరల్ కారల్ స్పాట్జు ఈవాళ చెప్పెడు.

పెసిఫిక్ ప్రాంతంలో సేనాధిపత్యాలను నిర్ణయించే ప్రకటన త్వరలో పోట్సుడాం నుండి వెలువడునని ఒక బ్రిటిష్ సైనికోద్యోగి యీరాత్రి ప్రకటించినాడు

(రాయిటరు)

స్వర్గతవీరుల దివ్యస్మృతి!

మౌలానా ఆజాద్ ప్రత్యేక సందేశం

కుటుంబాలకు రజత ఫలకాలబహూకరణ

అలహాబాద్, జూలై 30 ఇక్కడ ఆగస్టుమాసం ప్రారంభంలో "స్వాతంత్ర్య వారోత్సవం" జరపడానికి కాంగ్రెసువారు నిర్ణయించారు 1942 ఆగస్టు సంఘటనల సందర్భంలో స్వర్గతులైన జాతీయవీరుల దివ్యసంస్మరణార్థం. రజతఫలకాలను తయారుచేయిస్తున్నారు

రాష్ట్రపతి మౌలానా ఆజాద్ ఈ రజత ఫలకాలపై చెక్కడానికి ఉర్దూభాషలో ప్రత్యేక సందేశాన్ని అందజేశాడు

మౌలానా సాహెబ్ స్వదస్తూరీతోనే ఈసందేశాన్ని ఫలకాలపై చెక్కిస్తున్నారు

రాష్ట్రపతి ఉర్దూభాషలో పంపిన సందేశానికి హిందీ అనువాదం ఇది

"ఉన్‌కి యాద్ మే కిన్ హోనే అప్నే ఖూన్‌సే హిందూస్థాన్‌కే ఆగ్ కో సించా'

తెలుగులో దీని సారాంశం

"భారతదేశంలో ప్రజలిన అగ్నిజ్వాలను తమ రక్తంతో వల్లార్చిన మృతవీరుల దివ్య సంస్మరణార్థం"

ఆనాటి సంఘటనలలో వీరస్వర్గాన్ని అలంకరించిం వారికుటుంబాలకు ఈ రజత ఫలకాలను బహూకరిస్తారు. ఈఫలకాలపై జాతీయవీరుడు మరణించిన రోజును, జాతీయపతాకాన్ని, ఉర్దూభాషలో రాష్ట్రపతి పంపిన సందేశాన్ని హిందీభాషలో దాని అనువాదాన్నికూడా చెక్కిస్తారని తెలుస్తున్నది

ఈ ఫలకాల పొడవు అరంగుళాలు, వెడల్పునాల్గు అంగుళాలు

దేశాయ్ - లియాఖత్ ఒడంబడిక

ప్రకటించుట ఉచితమని డా॥పట్టాభిగారి ప్రకటన

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

బందరు, జూలై 30 దేశాయి-లియాఖతాలీ ఒడంబడిక విషయమై వార్తాలో ప్రస్తావింపబడిన అంశములనుగూర్చి మీరు చెప్పదగినదేమైన కలదాయని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి నడుగా 'అసలు అట్టి ఒడంబడిక వున్నదను విషయము అంగీకరింపబడినయెడల, దానిని, దానికి సంబంధించిన ఉత్తరప్రత్యుత్తరములను ప్రచురించుటవల్ల అనుమానము లన్నియు తీరును' అని వారు చెప్పిరి.

శ్రీ ప్రకాశ్‌గారి ప్రకటన

కాశి, జూలై 30 శ్రీ భూలాభాయ్ దేశాయిగారు నవాబ్ జాదాలియాకతాలీ ఖానుగారితోను, రాజప్రతినిధితోను సాగించియుండిన రాయబారముల సందర్భమున గావింపబడిన ఆరోపణలను తీవ్రముగా నిరసించుచు కేంద్ర ఎసెంబ్లీ కాంగ్రెసుపార్టీ కార్యదర్శి శ్రీ ప్రకాశ్‌గారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు —

దేశాయిగారు గావించిన రాయబారములలో ఆయన కాంగ్రెస్‌ను త్రోసిరాజు చేసెనని కొందరి మనములలో అనుమాన మున్నట్టు పత్రికలలో ప్రచురింపబడిన వ్యాసములవల్ల తెలిసికొనుట నాకెంతయు కష్టము కలుగజేసినది నవాబ్ జాదా, తానూ కలిసి నూతన ప్రభుత్వ మేర్పరుచు వరకు వర్కింగ్ కమిటీ సభ్యులను విడుదల చేయరాదని ఆయన మరతు పెట్టెనని గూడ కొందరు ఆరోపణలు గావించిరి.

గతించిన చలికాలములో స్థితిగతులు చాల నిరుత్సాహకరముగా నుండెననిన్నీ, వర్కింగ్ కమిటీని విడుదల చేయుదురను ఆశ లేశమాత్రమైనను లేకుండెనని మిత్రులు మరువరాదు తమ నిర్బంధము విషయమై వర్కింగ్ కమిటీ సభ్యులు ఉదాసీనముగా నుండిన వుండవచ్చును కాని వారి నిర్బంధము వల్ల దేశములో నేర్పడిన దుర్భర పరిస్థితులకు వెలుపల నున్నవారు దుఃఖించి వారి విడుదలకు అనవసర పరిస్థితులేర్పడునట్లు చేయుటను తీవ్రముగా కృషిచేయుచుండిరి ఇందుకు తీవ్రంగా కృషిచేసినవారిలో దేశాయిగారొకరు ఇందువల్ల ఆయన చాలా అపనిందపాలయ్యెను. కష్టములకు లెక్కజేయక ఆయన నిరంతరముగా చేసిన కృషికి సానింగుమూలమున వ్యక్తిగతముగా నా కృతజ్ఞత వెలిబుచ్చుచున్నాను.

కేంద్రమున ప్రజాప్రతినిధి ప్రభుత్వముగా నెంచబడు ప్రభుత్వము వుండుటకును, సరిహద్దునందువలె రాజకీయ ఖైదీల విడుదలకు సదరు ప్రభుత్వము వ్యాప్తత నహింపుటకును బ్రిటిషు ప్రభుత్వమువారు అనుకూలముగా నన్నట్లు సరిహద్దు రాష్ట్ర దృష్టాంతమువల్ల స్పష్టమగుచున్నది తెమెస్వయముగా రాజకీయ ఖైదీలను విడనలచేయుటకు ప్రభుత్వము వారు ఆసమయమున యిష్టముగాలేకుండిరని స్పష్టమైనట్లు కనబడెను

నూతన ప్రభుత్వముచేయు మొదటి పని వర్కింగ్ కమిటీ సభ్యుల విడుదలయై యుండునని దేశాయిగారు నవాబ్ జాదా లియాకతాలీగారితోచేసికొన్న ఒడంబడిక కాంగ్రెసునకు తోసి రాజుచేయుటని యెట్లు చెప్ప వీలుసుకో దురూహ్యముగానన్నది కాంగ్రెస్ వాదులందరు కాంగ్రెసు శకటమునకు లోబడియున్నారు విడదలయైన మీదట వర్కింగ్ కమిటీవారు దేశాయిగారి అభిప్రాయములకు అనుసరణము కాని నిర్ణయమునకు వచ్చినయెడల యితర కాంగ్రెసువాదులపై చర్యగైకొన్నట్లే దేశాయిగారిపై చర్యగైకొనవచ్చునని తలచుట

(2వ పేజీ చూడుడు)

'రాజకీయ ఖైదీలఉరిశిక్షలను ఈ కార్మికప్రభుత్వం తప్పించాలి'

ఇండియాకార్యాలయం రద్దుకంటేకూడా ఇది అవశ్యం జరగాలని సూచన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

వర్ధా, జూలై 30 రాష్ట్రపతి మౌలానా ఆజాద్ కాశ్మీరానికి ప్రయాణమయి పెట్టిన రాజకీయ ఖైదీల విడదల విషయమై వైస్రాయికి ఒక లేఖ వ్రాసినట్లు ప్రకటించాడు ఈ వార్త విని ఇక్కడ చాలా మంది హర్షించారు

1942, ఆగస్టు నాటి సంఘటనలను గురించి విచారణలు జరపవలసిన సమయం గతించి పోయిందని ఇక్కడ కొందరు సూచిస్తున్నారు ఆ గస్టు సంఘటనలను గురించి గాక, వ్యక్తుల భవిష్యత్తును గురించి పరిశీలించవలసిన సమయం వచ్చింది ఉరిశిక్షలు పడి, ఇప్పటికి కొన్ని నెలలగా ఆ ఉరిశిక్షలు అమలు జరగకుండా వున్న వారి విషయమై ప్రస్తుతం శ్రద్ధవహించడం ఎంతైనా ముఖ్యం.

అల్లీ, చిటగాంగ్, జాన్‌పూరు, కులశేఖరపట్నం ఖైదీల విషయం ఎవరికైనా వెంటనే స్ఫురించక మానదు.

రాజకీయ సంబంధమైన ఉద్దేశంలో బందిపోటు సాగించాడనే నేరంకింద మహేంద్రచౌదరికి మరణశిక్ష వేశారు ఇరవు బీహారురాష్ట్రియులకుడు 25 సంవత్సరాల లేతవయస్కులవాడు. ఇతని భార్య పాపం చిన్నపిల్ల! కనికరం చూపవలసిందని ప్రీవీకౌన్సిలుకు పెట్టిన దరఖాస్తును తోసివేశారు. ఏదైనా పైవికంగా అద్భుతసంఘటన జరిగితేనే తప్ప, ఇతనికి ప్రాణభిక్ష పెట్టగలమనే ఆశలన్నీ అడుగంటిపోయినట్లే ఎంచవచ్చు కనికరించవలసిందని బ్రిటిషురాజుకు మహజరు పెట్టుకోవాలి. బ్రిటిషుకార్మికప్రభుత్వం ఈ శేషులవిషయమై ఎందుకు నిర్యాతీసుకోలేదని ఇక్కడి ప్రశ్నిస్తున్నారు

ఇండియా కార్యాలయాన్ని రద్దుచేయడానికి కొంతవ్యవధి పట్టినాపట్టవచ్చు; కొత్త ఇండియామంత్రి అధికారం స్వీకరించినంలోగా జాస్యం జరగవచ్చు, రాజకీయఖైదీలందరి విడదలకు మరికొంతకాలం పట్టినా ఫరవాలేదు. ఈ మరణశిక్షలను కార్మికప్రభుత్వం ఎందుకు నిలిపివేయకూడదో వీరి ఉరిశిక్షలకు కార్మికప్రభుత్వం అడ్డుపడకపోయినట్లయితే, దేశంలోని స్పృహా, నిరాశ ఎక్కువవుతవి ఈ శిక్షల విషయంలో మహాత్ముడు శ్రద్ధను, సానుభూతి నికనబరుస్తున్నాడు వీరిపై అమలు జరిపితే ఏర్పడేవిషమ పరిస్థితులను ప్రభుత్వం గమనించడం మంచిది వీరిప్రాణాలు కాపాడినట్లయితే, ప్రభుత్వం రాజకీయ సమస్యాపరిష్కారానికి సౌహార్దమార్గం ఏర్పాటుచేసిన దవుతుంది

'భారతదేశవిషయమై మీవాగ్దానాలు నెరవేరుస్తారనే మావిశ్వాసం'

ఎర్నెస్ట్‌బెవిన్‌కు లండన్ భారతీయులలేఖ

ఇండియాసమస్యపై కర్తవ్యనిర్ణయానికి అట్లీకి మరికొంతవ్యవధి పట్టవచ్చునని సూచన

లండన్, జులై 30 బ్రిటనులో కార్మికపక్షం అధికారంలోకి వచ్చినరోజునుంచీ జాతీయ దృక్పథమంతా రెండు ముఖ్యాంశాలపై కేంద్రీకృతమై వున్నది! ఇవి (1) ఇండియా మంత్రిగా ఎవరిని నియమిస్తారు? (2) ఇండియా కార్యాలయ సత్వర భవిష్యత్తేమిటి? అధికారవర్గాలను పదేపదే ఈ రెండు ప్రశ్నలూ వేయడమవుతున్నదని రాయిటర్ రాజకీయ విలేఖరి ప్రేజర్ సైటన్ తెలియజేస్తున్నాడు కాని ఈ ప్రశ్నలకు ఈ క్షణంలో సమాధానాలు దొరకడంలేదట

మంత్రివర్గ నిర్మాణము నేది కేవలం ప్రధాని ఇష్టాయిష్టాలకు సంబంధించిన విషయం అట్లీ తన మంత్రివర్గంలో ఇప్పటివరకూ ఎర్నెస్ట్ బెవిన్, హెర్బర్ట్ మారిసన్ మొదలైనవారిని చేర్చుకున్నలు మాత్రమే ప్రకటితమైంది ఇంకా చాలామందిని నియమించుకోవలసివున్నది

ఇండియా మంత్రి ఎవరవుతారనే ప్రశ్నకు సమాధానంకోసం ఎంతో కాలం వేచివుండవలసిన అగత్యంలేదు. ప్రధాని అట్లీ పోట్స్‌డాం సభనుంచి తిరిగి లండన్ రాగానే, తన మంత్రివర్గంలో మరి కొంత మంది సభ్యుల పేర్లను ప్రకటిస్తాడు

ఇండియా కార్యాలయం

ఇండియా కార్యాలయ భవిష్యత్తేమిటన్నది వేరే ప్రశ్న అట్లీ ఆధ్వర్యంకింద ఏర్పడే కొత్త ప్రభుత్వపు ఉద్దేశాలేమిటో స్పష్టంగా ప్రకటితమయేవరకు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి వీలు పడదు

• భారతదేశ వ్యవహారాలను అధినివేశ కార్యాలయానికి మార్చేవిషయంలో నాకు తెలిసినంతవరకు స్పష్టమైన పథకమేదీ లేదు లోగడ బ్లాక్‌పూల్‌లో బ్రిటిష్ కార్మికపక్ష సమావేశం జరిగినప్పుడు ఎర్నెస్టు బెవిన్ ఇండియా కార్యాలయం రద్దవుతుందని చెప్పినమాట నిజం బెవిన్ ఆనాడు చెప్పినమాటలకు ఇక్కడి రాజకీయ వర్గాలవారు అనేకవిధాలుగా అన్వయం కొనుకున్నారు కొంతమంది రాజకీయ పరిశీలకులు ఇండియా కార్యాలయం రద్దవుతుందనే బెవిన్ మాటలకు అర్థం కొనుకున్నారు మరికొంతమంది, భారతదేశం స్వపరిపాలనను సాధించుకుని బ్రిటిష్ కామన్వెల్తులో వుండాలనా అని ఆశించి బెవిన్ తన అభిప్రాయాన్ని ఇలా చెప్పినట్లు భావిస్తున్నారు

భారతీయుల అభినందన

కార్మికపక్షవిజయానికి ఇక్కడి భారత జాతీయవాదులు కొత్త విదేశాంగమంత్రి ఎర్నెస్ట్ బెవిన్‌కు లేఖ అభినందన సందేశాన్ని అందజేస్తారు ఇక్కడి భారత కాంగ్రెస్ వాదులసంఘం బ్రిటిష్ విదేశ కార్యాలయానికి ఒకలేఖను పంపుతున్నట్లు తెలుస్తున్నది కీర్తిశేషులు మహాత్మా సర్కత్ వాలా కుమార్తె మిస్ నేకి సర్కత్ వాలా ఈ లేఖపై సంతకంచేసినవారిలో ఒకరు. మహాత్మా సర్కత్‌వాలా బ్రిటిష్‌పార్లమెంటులో కమ్యూనిస్టుపక్షంనిరఖుగ సభ్యుడుగా వుండేవాడు

బెవిన్‌కు సేన్ లేఖ

కేంబ్రిడ్జి, జూలై 30 కేంబ్రిడ్జి యూనివర్సిటీ మజ్లీస్ మాజీ అధ్యక్షుడు రిలీప్ సేన్ బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్నెస్ట్ బెవిన్‌కు ఒకలేఖ వ్రాశాడు లార్డు అరణ్ సిన్హాను బ్రిటిష్ లార్డుల సభలో స్థానం ఇచ్చి, ఇండియా కార్యాలయాన్ని అధినివేశ కార్యాలయంలో కలిపేవరకూ దానిలో (ఇండియా కార్యాలయంలో) మంత్రివర్గ హోదాలో పనిచేయువలసిందని ఆహ్వానించడం మంచిదని ఈ లేఖలో సూచనచేశాడు లేఖలోవున్న మిగతా విషయాలు ఇవి "భారతదేశ రాజకీయ సమస్యా పరిష్కారం విషయంలో మీరు మీ వాగ్దానాలను నెరవేరుస్తారనే మా నమ్మకం ఇనివరలో ఇండియామంత్రిగా పనిచేసిన అమెరీ ఈ ఎన్నికలలో ఓడిపోయారంటే, భారతసమస్యా పరిష్కారాన్ని బ్రిటిష్‌ప్రజలు వాంచిస్తున్నారని బోధపడుతున్నది"

మాకు వచ్చిన క్రొత్త రకాలు
చూచినారా?

క్రొత్తరకము
బెనారెస్
చీరలు
అనేకము యిపుడు అమ్మకమునకు
సిద్ధముగా వున్నవి.
పెండ్లి చీరలు
మా ప్రత్యేకత!
మరియు నూతనరకము బెంగుళూరు, బెంగాల్, కాల్లెగల్ దక్షిణ యిండియా పట్టుచీరలు యెల్లప్పుడు స్టాకులో వుండును
బెనారెస్ సారీ
మ్యూజియం
191, మౌంట్‌రోడ్, మదరాసు.

కైజర్ - ఇ - హింద్
ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
హెడ్ ఆఫీసు బొంబాయి

అనుమతి పొందిన మూలధనము	రు 25,00,000
జారీచేయబడి చందావేయబడిన మూలధనము	రు 18,89,500
చెల్లించబడిన మూలధనము	రు 10,00,000

జీవితము - అగ్ని - నౌకా - మోటారు

ఇంకా ఇతరశాఖలలో వ్యాపారము చేయును
ముఖ్యమను పట్టణము లన్నిటిలోను పలుకుబడి గలిగి దురుకైన ఎజంట్లును, స్పెషల్ ఏజంట్లును కావలెను. నిజముగా సమర్థులను వారికి ఆకర్షణీయ మగు మరతు లివ్వబడును వివరముల కీక్రిందివారికి వ్రాయగోరెదము
సి. పి. షా,
బ్రాంచి మేనేజరు,
5, తంబుచెట్టి వీధి, జి. టి మదరాసు

తావలెను

కర్నూలు మెజిస్ట్రేటు ఆఫీసు

కర్నూలు జిల్లాలోని హయ్యర్

గ్రేడ్ యెలిమెంటరీ స్కూళ్లలో సుమారు 25/- 2/2-45 స్కేలువిూద, గవర్నమెంటు రేటుప్రకారము హెచ్చుధరల అలవెన్సుతో, టీచర్ల ఫుల్టోగములకుగాను, సెకండరీ గ్రేడ్ ట్రెయినింగు అయిన టీచర్ల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి యే కులమువారికి చెందినవారైనను, స్త్రీపురుషులు దరఖాస్తులు పంపుకొనవచ్చును. వయస్సు, కులము మొదలైన వివరములతో దరఖాస్తులు తగిన సంతకము దారునకు 10-8-45 లోగా చేరునట్లు పంపుకొనవలెను

కర్నూలు మెజిస్ట్రేటు, 25-7-1945 { బి. పి. శేషారెడ్డి, ప్రెసిడెంటు

నోటీసు

ఆంధ్ర పేపర్ మిల్సు కంపెనీ, లి॥ రాజమండ్రి

కంపెనీ పేరు సాల్డర్లకు యిందు

మూలమున తెలియపరచున దేమనగా, 1945 ఆగస్టు 12 వ తేదీన జరుగు కంపెనీ సాధారణ సర్వసభ్య సమావేశమునందు, 1945-46 సం॥కు కంపెనీ ఆడిటరుగా, రాజమండ్రి, సీతాంపేటలోని, శ్రీ పి. వెంకటరావు బి. కి. ఏ, ఆర్. ఏ. గారిని నామినేటు చేయదలచినట్లు ఒక షేరు హోల్డరు నోటీసు యిచ్చియున్నారు

ఆంధ్రపేపర్ మిల్సుకంపెనీలిమిటెడ్‌కుగాను,

ఖైయిటార్ ఆప్టే అండ్ కంపెనీ,

మేనేజింగు యేజంట్లు,

రాజమండ్రి, 25 జులై 1945

ప్రకటన

శ్రీ సింహాచలం దేవస్థానం యిలాకా పట్టు కొప్పులు, బంగళాలో 1354 ఫసలీలో జమవచ్చిన, 8967 పౌనులు జుట్టు 30-8-45 తేదీని, శ్రీ సింహాచలం కోర్టు ఆఫీసులో మధ్యాహ్నం 5 గంటలకు శ్రీ యెస్టేటు కలెక్టరువారు బహిరంగముగా యేలాం వేయుదురు. బెంగాల్ నాగపూర్ రైల్వే లైనులోయున్న సింహాచలం స్టేషన్‌కు పూర్ 3 మైళ్లుమాత్రము వివరములు తెలుసుకొనగోరువారు శ్రీ సింహాచలం దేవస్థానం ఆమీనుగారికి వ్రాసి తెలుసుకొనగలరు

(Sd) C A Ramakrishnan,
Estate Collector

భూములు వేలము

11-8-1945 తేది శనివారము.

ప్రశస్తమైన ఊడుపు భూములవేలము. 1 ఏలూరు తాలూకా ముండేరులోని (యు 70 లు) కమతము, (గండేరుప్రక్కని) 2, భీమవరం తాలూకా దెట్టాక్రింద పసుపర్రు (యు 16 లు) 3 వాకపల్లి (యు 25 లు) 4. సరిపల్లె (యు 40 లు) 5. జగన్నాథపురము (యు 12 లు) 6 బావాయిపాలెం (యు 70 లు) 7 చిరకావరము (యు 47 లు) 8 గణపవరములో (యు 10 లు) మరియు 2500 గజములపాటిస్థలము (హైరోడ్డుమీదిది) ఇవి సరిపల్లె గ్రామములో 11 గంటలకు వేలము వేయబడును భూములు చూచుటకు సరిపల్లెలో శ్రీ క్రొవ్విడి మల్లేశ్వరరావు గారిని కలుసుకొనవలెను

నిడమర్రి నరసింహము,
నెం. 101, వెంకటాచల మొదలి వీధి,
పైలాపూరు-మద్రాసు.

ఇండియన్ గ్లోబ్ యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

(స్థాపితము 1929)

హెడ్ ఆఫీసు : బొంబాయి

జీవితము, అగ్ని, నౌక, ప్రమాదముల వగైరాల భీమా

ప్రాతినిధ్యములేని తావులలో ప్రిన్సిపల్ యేజన్సీలకు దరఖాస్తులు కావలెను

బ్రాంచి ఆఫీసు

310/11, లింగిచెట్టి వీధి, మదరాసు

బ్రాంచి సెక్రటరీ,
త్రికందాస్ శివజి.

ఉబ్బసము

[illegible] 23-8-45 [illegible]

SREE SANT SEWA ASHRAM,
P O CHIRAKOT U P

బహుమతి రు. 1,000

నిలిచిన ఋతుస్రావము

మెరోలైట్ ఎక్స్ అనేకరోజులుగా నిలిచిపోయిన ఋతుస్రావమును ఒకేమోతాదులో చక్కబరచును వెల రు 5/8 • మెరోలైట్ స్పెషల్ ఋతుస్రావమును వెంటనే చేయుశక్తిగలది వెల రు 12/4/- గ్యారంటీ "గర్భనిరోధమునకు సంపా 5 సం॥ తౌత్కాలిక గర్భనిరోధమునకు గ్యారంటీ వెల రు 5/4 నిరంతర గర్భనిరోధమునకు 10/4/- పిల్లికలవ గుణములేదను నిరూపించుటకు రు 1,000 బహుమతి 3 (2-30)

KAVIRAJ L SIGHA (A P M)
GAWALMANDI LAHORE

ప్రకటన

ఖుస్రూ మెట్టులో మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ వి. హెచ్. లక్ష్మీనరసింహంగారిని శ్రీ పి. వాలంకయ్యగారిస్థానే మా న్యూస్ ఏజంటుగా ది 1-8-45 నుండి నియమించివాము

* * *

సత్తెనపల్లిలో మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ కె. రాములుగారిని శ్రీయం రామకోటయ్యగారిస్థానే మా న్యూస్ ఏజంటుగా ది 1-8-1945 నుండి నియమించినాము

మేనేజరు.

గంటల పంచాంగం

వార్ధివ సం॥ ఆషాఢ బ॥ అష్టమి 1945 సం॥ ఆగస్టు 1 బుధవారం

సు॥ అ సా 5-15 భర రా 2-0 వర్జ్యం ప 12-39 మొ 2-8 కు

బ॥ నవమి ఆగస్టు 2 గురువారం

సు॥ న ప 2 41 కృ రా 12-16 వర్జ్యం ప 1-6 మొ 2-35 కు

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ ఆషాఢ బ॥ అష్టమి బుధవారము

"ఆంధ్రకాంగ్రెస్ సర్‌క్యులర్" తుపాను

ప్రతిష్టంభనా పరిష్కారమునకు రాజప్రతినిధి మరొక ప్రయత్నమేదో చేయవచ్చునని కాంగ్రెసు నాయకులు, గాంధిజీ ఎదురు చూస్తూ ఉండిన సమయములో "ఆంధ్రాకాంగ్రెస్ సర్‌క్యులర్" ప్రస్తావన వారిని కలవర పెట్టదా అని జులై 28 వ తేదీన యునైటెడుప్రెస్ మచిలీపట్నము విలేఖరి ప్రశ్నింపగా కాంగ్రెసు కార్యవర్గి సభ్యులు డాక్టరు భోగిరాజు పట్టాభి సీతారామయ్యగారు ఇచ్చిన సమాధానము సబబుగానూ, సమయోచితముగానూ ఉన్నది.

గాంధిజీకి ఈ సర్‌క్యులర్ విషయమై ఏ మీ తెలియదని, ఇందుకు వారు ఏవిధముగానూ బాధ్యులుగారని స్పష్టముచేయుట వల్ల అధికారులతో రాయబారము జరుపుటకు గాంధిజీకి వీలు అధికమైనదని పట్టాభిగారు చెప్పినారు. సర్‌క్యులరీ నుగురించి, సిమ్లాసభ నుగురించి ప్రసంగింపక పోయిన విధిని నిర్వర్తింపకుండుటయే యగునని వారు తెలిపిరి.

ఆంధ్రాకాంగ్రెసు సర్‌క్యులరుకు బాధ్యత యావత్తూ తనదే నన్న డాక్టరుగారి ప్రకటనకు ఎవ్వరూ కలవరపడ నవసరము లేదు. కాని ఆ సర్‌క్యులరు తయారుచేయుటకు పూర్వము తాము గాంధిజీతో అందలి కార్యక్రమమును సాకల్యముగా చర్చించినామని, టెలిగ్రాము తీగెలను తెంపుట మొదలా మిగిలిన అంశములకు గాంధిజీ ఆమోదమున్నదనీ, గాంధిజీ సలహాల ననుసరించే తాము సర్‌క్యులరు నందలి కార్యక్రమమును నిర్ణయించితిమనీ డాక్టరుగారు చెప్పినట్లు వెలువడుటనలనే ఈ కలవరము బయలుదేరినది

ఉపన్యాసము వెలువడిన మూడురోజులకు డాక్టరు గారు స్థానిక పత్రికా సంపాదకులు మొదలు దినమోదట పత్రికలలో ప్రకటించినదాక తమ బెజవాడ ఉపన్యాసపు సారాంశమునందలి దోషములను తెలిపి అసలు విషయమును వివరించియుండిరి.

గాంధిజీకి గాని, కాంగ్రెసు కార్యవర్గమునకుగాని, సర్‌క్యులరు బాధ్యత ఏమీ లేదనిరి. సర్‌క్యులరు విషయమై వారికి ఏమీ తెలియదనిరి. సర్‌క్యులరును తయారు చేసినదీ, ఆంధ్ర కాంగ్రెసు వాదులకు ఆ కార్యక్రమమును వివరించినది తామే నని కూడా డాక్టరు గారు ప్రకటించినారు.

సర్‌క్యులరును గురించి ప్రస్తావింపగలవారు డాక్టరు గారూ, గాంధిజీ, కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు. డాక్టరుగారి వివరణ అనంతరము మరొకరి వ్యాఖ్యానముగాని, విశదీకరణగాని అనవసరమగును.

ఈ సర్‌క్యులర్ విషయమై రాజప్రతినిధికి గాంధీజీ, రాష్ట్రపతి వ్రాసిన లేఖలకునూ డాక్టరు పట్టాభిగారి ప్రకటనమునకునూ ఏమీ వ్యత్యాసము లేదు. ఆంధ్రకాంగ్రెస్ సర్‌క్యులర్ అంటూ, ఏ మీ లేదని డాక్టరు గారు ప్రకటించినారు. ఆజాద్ లిన్‌లిత్‌గోకు వ్రాసిన లేఖలో చెప్పినదీ అదే

సర్‌క్యులర్‌ను జారీ చేసింది పట్టాభిగారు కాని కాంగ్రెస్ కమిటీ కాదు.

గాంధిజీకి సర్‌క్యులర్ విషయమై ఏమీ తెలియదని డాక్టరు గారు స్పష్టము చేసినారు. గాంధిజీ లోగడ ప్రకటించిన దానికిన్నీ పట్టాభిగారి ప్రకటనకునూ కూడా లేడాలేదు ఇందుకు సంబంధించిన వివరములన్నీ వెలువడినవి మా కలకత్తా సమకాలిక అమృతబజారు. పత్రిక తెలిపినట్లు పట్టాభిగారు వెల్లడించిన విషయములవలన సర్‌క్యులర్ గ్రంథకర్తృత్వం వెల్లడైనది.

అంతటితో ఆంధ్రా సర్‌క్యులరు ప్రసక్తి ముగిసిపోవలసినది కాని ఆంధ్రకాంగ్రెసు ప్రముఖులు ఇంకనూ ఆ విషయమై ప్రకటనలు చేయుచునే యున్నారు. నర్ధాలో ఆంధ్ర రాష్ట్రకాంగ్రెసు సంఘం అధ్యక్షులు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు ఈ సర్‌క్యులరు విషయమై అచటి యునైటెడు ప్రెస్ విలేఖరితో ముచ్చటిస్తూ అలాంటి సర్‌క్యులరే లేదన్నారు తమపై గాని, తమ రాష్ట్రకార్యదర్శిపైగాని ప్రభుత్వము వారు గావించిన ఆరోపణలలో ఈ సర్‌క్యులరు ప్రసక్తే లేదని చెప్పినారు పస ఏమీ లేదని ఆ సర్‌క్యులరును అధికారులు వదలివేసినారని కూడా ప్రకాశంపంతులుగారు తెలియజేసినారు. ప్రభుత్వము చిత్తు కాగితముకింద జమకట్టి వదలివేసిన సర్‌క్యులరును గురించే బెజవాడలో డాక్టరు పట్టాభిసీతారామయ్యగారు ప్రసంగించినారని కూడా ప్రకాశంపంతులుగారు ప్రకటించినారు

డాక్టరుగారు ఇప్పుడు, ఈ తరుణములో ఆంధ్రకాంగ్రెసు సర్‌క్యులరు ప్రసక్తి తెచ్చుట అప్రస్తుతమని భావించువారుండరు. ఆగస్టు సంఘటనల గురించి పండిట్ జవహర్‌లాలు నెహ్రూగారి గంభీర ప్రసంగములు ప్రకటనలు ఎంత ఉదిలమో డాక్టరు గారి ఆంధ్రా కాంగ్రెసు సర్‌క్యులరు ప్రసక్తీ అంతే పట్టాభి గారు బెజవాడ ప్రసంగములో "ఆంధ్రా కాంగ్రెసు సర్‌క్యులరు" ను గురించి తన కోరికమీదనే ప్రస్తావించినా, అందుకు బాధ్యుడు పూర్తిగా తానేనని, అందు పట్టాభిగారి తప్పు ఏమీ లేదని బెజవాడ నగరకు లగ్నపత్రిక వహించిన బెజవాడ గోపాలరెడ్డిగారు ఒక ప్రకటన చేసినారు. ఇందువల్ల పరిస్థితి సమీ-మార్పు చెందలేదు. అభివృద్ధి కాలేదు అంతకు పూర్వమున్న సందేహములు నివృత్తికాలేదు సభాధ్యక్షులుగా ఉండిన గోపాలరెడ్డిగారు ఆరాడు పట్టాభిగారు "సర్‌క్యులరు" విషయమై తెలిపిన వాస్తవమును, పట్టాభిగారి ప్రసంగము వెలువడిన వెంటనే గాని, లేక పట్టాభిగారి వివరణప్పుడు గాని తెలిపియుండిన గొప్ప ఉపకారముచేసిన వారు అయివుండేవారు. ఆగస్టు అల్లరులకు ప్రభుత్వముతో బాటు ప్రజలూ బాధ్యులే అని ఉభయులనూ నిందించిన గోపాలరెడ్డిగారు ఆ విషయమంతా ప్రధానమని గ్రహించియుండక పోవచ్చును.

పట్టాభిగారు ప్రకటించినట్లు సర్‌క్యులర్‌ను గుర్తించి ప్రసంగింపకుండుట విధ్యుక్త ధర్మమును నిర్వర్తించుటకు పెనుదీసిన ప్రయత్నమగును తమ బాధ్యతను గురించి, అందలి కార్యక్రమము అహింసా సిద్ధాంతమునకు భిన్నము కాదని పట్టాభిగారు విస్పష్టముగ ప్రకటించినందులకు అభినందనీయులు. వారి ప్రసంగమునకునూ, పత్రికలలో ప్రకటితమైన సారాంశమునకునూ ప్రధానాంశము లందు ప్రమాదకరమైన తేడా లుండుట శోచనీయము. డాక్టర్‌గారి ఉపరణ వివరణలతో సమసిపోవలసిన ఈ తుఫాన్ ఇంకనూ రేగుచుండుట ఆశ్చర్యకరముగ నున్నది. ఇంతటితోనైనా ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు నిష్ప్రయోజన వివాదను ముగించి వేయుదురని ఆశించుచున్నాము.

డామిసైలు కమిటీ శిపారసులు లేనట్లేనన్న

ఒరిస్సాకాంగ్రెసు నాయకుల ప్రకటనకు ప్రశంస

బరంపురం, జులై 28 డామిసైలు కమిటీ మెజారిటివారు చేసిన శిఫారసులు అన్యాయము, అక్రమమునని బండిస్తూనూ, యీ శిపారసులు లెనట్లుగానే భావించవలసినదని వారికృష్ణ మొహంతీ గారును, పురాప్రధానమంత్రి బి. విశ్వనాథదాసు గారును చేసిన ప్రకటనలకు వారిని ప్రశంసిస్తూనూ నిన్నసాయంత్రం ఆంధ్రభాషాభివర్ధనీ సమాజం హాలులో డా॥ పూడిపెద్ది సత్యనారాయణగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో తీర్మానించారు

ఆంధ్ర, బంగాళీ, మార్వాడీలు మొదలైన మైనారిటీ హక్కులకు భంగము కప్పియత్నాలనుంచి కాపాడవలసినదని గవర్నరుకు మనవిచేశారు

ఆంధ్రులు, బంగాళీలు మార్వాడీలు మొదలైన మైనారిటీలు ఒరిస్సా స్థిర నివాసులేననియు వారిని భిన్నులవలనే భావించవలె ననియు, యీ మైనారిటీలకు యెట్టిభేదము లేదనియు సభవారు గట్టిగా అభిప్రాయపడినారు.

రాష్ట్రంలోని మైనారిటీ సంఘాలన్నిటి నికూడ దీసి ఒకటిగా ఏర్పరచుటకు ఎ. యస్. యస్ మూర్తిగారికి అధికారమీయ బడినది.

డామిసైలు కమిటీలోని మైనారిటీ సభ్యులు ధైర్యంతో ఏకగ్రీవంగా మెజారిటీ శిపారసులను ఖండిస్తూ రిపోర్టు దాఖలు చేసినందుకు సభవారు అభినందించారు

మూడేళ్లు నివాసంచాలును

విజయనగరం మహారాజావారి కళాశాలలో జులై రెండవవారంలో డాక్టరు బి. వి. సంజీవరావు గారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఒరిస్సా డామిసైలు కమిటీవారి శిఫారసులను ఖండిస్తూ తీర్మానించారు ఒరిస్సా గవర్నరు దరి శిపారసులను ఆమోదించి నందువలన, ఒరిస్సా రాష్ట్ర విద్యార్థులు [illegible] సేవనదనియు లేదా నాయకులైన కృష్ణ ప్రకాశము మూర్తి నివాసము చాలునని నిబంధన చేయవలసినదనియు [illegible] తీర్మానంలో ప్రస్తావించారు

"హిందూ మహాసభ స్వరాజ్యం సాధిస్తుంది"

"24 సం॥ల కాంగ్రెసు కృషి ఫలించలేదు"

డా॥ శ్యామప్రసాదు ముఖర్జీ ప్రసంగం

పాట్నా, జులై 30 అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షులు డా॥ శ్యామప్రసాదు ముఖర్జీగారు పాట్నాలో బహిరంగసభలో ఉపన్యసిస్తూ యిలా చెప్పారు

గాంధీతత్వాన్ని అనుసరించి ఆయన నాయకత్వమున కాంగ్రెసు సమారు 24 సం॥ల నుండి కృషిచేశారు కాని చిట్టచివరకు నేటికి వేసలు ప్రణాళికను మాత్రము సాధింపగల్గిరి 1921 సం॥లోనే ఆరు మాసాలలో స్వరాజ్యం సాధించగలమని గాంధీ శపథంచేశాడు అది అంతా వెర వెరదు హిందువులందరూ ఏకమై తమ గౌరవప్రతిష్ఠను కాపాడుకొనుటకు తగిన రీతిగా వ్యవహరించే యెడల, మన ప్రాబల్యము స్థిరముగా ఏర్పడగలదు అంతేగాక, బ్రిటిషువారి చేతులలోనుంచి మన స్వాతంత్ర్యాధికారములను మనము తీసికోగలము

మస్లిం లీగువారు, నాన్నగారిని నిరంతరముగా లాలించి బ్రతిమాలుకొంటూ ఉండుటవల్ల మన హక్కులను మనము అనేకము వదులుకొని నాన్నను సమాధానపరచుట సంభవించింది అందుమూలంగా అత్యధిక సంఖ్యాకులైన హిందువులతో సరి సమానమైన పటుపుబడి అల్పసంఖ్యాక సంఘమైన మహమ్మదీయులకు కూడా ఉండవలెననే సిద్ధాంతమును ఆమోదించుట తటస్థించినది నాన్నను లాలించుటవల్ల ఇటువంటి పరిస్థితి ఏర్పడునని నేను బదివరకే గాంధిమహాత్ముని హెచ్చరించి యుంటిని రాజాజీ సూచించిన మరుపదకుల ననుసరించి నాన్నతో రాజిమాటలు మాట్లాడుటకై గాంధీజీ నాన్నవద్దకు వెళ్లియుండినప్పుడే నేను మహాత్ముని హెచ్చరించి యుంటిని కాని, గాంధీజీ నామాటలను వినలేదు అని మొదలుగా జిన్నా మరింత బిగిసినాడు. ఇప్పుడేమి హిందువులతో సమానంగా మహమ్మదీయులకు సమఉజ్జీగా ప్రభుత్వకార్యవర్గములో అధికారస్థానము లుండవలెనని కోరడమే కాకుండా, పాకిస్తాను ఏర్పాటు చేయబడుననే విషయమై స్పష్టమైన వాగ్దానం కూడా కావలెనని కోరుచున్నారు

అత్యధిక సంఖ్యాకవర్గముతో సమఉజ్జీగా అధికార ప్రాబల్యమును అల్పసంఖ్యాక సంఘమునకు యివ్వవలేచాలా అక్రమము ఆ కారణాలచేతనే వేసలు పథకమును హిందూమహాసభవారు తొల్దొల్తనే నిరాకరించారు హిందువుల శ్రేయోబల్యమును పరగగొట్టుటకై మహమ్మదీయులు, ఆంగ్లేయులు కలిసి చేసిన కుట్ర యిది ఏమైనప్పటికీ, యీ ఆట సాగలేదు

హిందూ మహాసభ ప్రచారకులందరును గ్రామాలలోనికి పోయి హిందూమహాసభను గూర్చి యెక్కువగా ప్రజలకు బోధపరచి ప్రతిగ్రామంలోను శాఖాసంస్థలను ఏర్పాటుచేసి కట్టుదిట్టములు చేయవలెను.

వేవేలు సూచనలను సవరించాలి

పాట్నా, జులై 30 పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు డా॥ శ్యామప్రసాదుముఖర్జీగారు యిలా అన్నారట

భారతదేశమునకు స్వపరిపాలనాధికారము నొసంగుటకై నంటనే తీసుచర్యలను జరుపవలెను

కేంద్ర ప్రభుత్వమును మార్పు చేసినను చేయకపోయినను, రాష్ట్రంలో గవర్నరుల అధికారము వెంటనే తుడిచిపెట్టవలెను. మిశ్రమ మంత్రివర్గములను ఏర్పాటుచేయుటకు సాధ్యమైన రాష్ట్రములలో అట్టి మిశ్రమ మంత్రివర్గములను ఏర్పాటు చేయవలెను

వేసలు పథకమును సవరించి మార్పు చేయవలెను దానిలో కన్నా ఆకర్షణయమైన అంశములున్నాయి అట్టి వానిని తొలగించాలి

కేంద్రమునందు ఏర్పడే తాత్కాలిక ప్రమిత్వి వర్గములో పెద్దరాజకీయ పక్షముల తరఫున ప్రతినిధులుండరూ ఉండాలి అధికసంఖ్యాక పక్షమును అల్పసంఖ్యాక పక్షముతో సరిసమానము చేయరాదు

సిమ్లాసభలో వేసలు ప్రతిపాదించిన ప్రతిపాదికనే తిరిగి ప్రతిపాదించి ప్రమిత్వియు అమలు జరుపుటకు ప్రయత్నించదుంచి యెడలను తీవ్ర హిందువులకు మరింత అసర్థదాయకముగా దానిని మార్పుచేయదలంచినయెడలను దానిని ప్రజలు ఏవిధంగా ఆమోదిస్తారో పరీక్షించుటకై ప్రజల వద్దకు దాని విషయములో తీర్మానాలను ప్రజాభిప్రాయమును గైకొనకుండా దానిని అమలుపరచరాదు కొత్త శాసనసభ కార్యవర్గము ప్రస్తుతం అమలులో నున్న ఇండియా ఆక్టుకు లోబడి వ్యవహరించుట్టిదనప్పటికీ, ఎలా కార్యవర్గము ఎట్టి బాధ్యతకలదై వ్యవహరించి లిఖిత కార్యవర్గము నిష్ప్రయోజనమైనదో అట్టి మిశ్రమ మంత్రివర్గమును ఏర్పాటు చేయవలెను

వేసలు పథకమును సవరించి మార్పు చేయవలెను దానిలో కన్నా ఆకర్షణయమైన అంశములున్నాయి అట్టి వానిని తొలగించాలి

కేంద్రమునందు ఏర్పడే తాత్కాలిక ప్రమిత్వి వర్గములో పెద్దరాజకీయ పక్షముల తరఫున ప్రతినిధులుండరూ ఉండాలి అధికసంఖ్యాక పక్షమును అల్పసంఖ్యాక పక్షముతో సరిసమానము చేయరాదు

బెంగాలులో మంత్రివర్గము ఈరోజున కూడా ఏర్పడుటకు అవకాశమున్నది కాంగ్రెసువారు కూడా అందుకు ఆసక్తితోనే ఉన్నారు

భారతదేశానికి సాకిస్తాను ఏర్పడుట కన్నా అఖండ అంతర్యుద్ధాలు అంతర్యుద్ధాలు సంభవిస్తాయి.

సస్తు సేవకరణ

సహాయ కార్యాలయం

నివిలు స్టాయిరు డిస్ట్రిక్ట్ కంట్రోలరు జారీచేసిన పత్రికా ప్రకటనవల్ల ఇలా తెలుస్తున్నది మదనపల్లి సమీప వాస్తవ్యుడు మాదన్న అనేవాడు తుపాకీనుండు గాయంతో స్థానిక ఆస్పత్రిలో చేర్చబడిన వాడు కాలంచేశాడు రాత్రిపూట సిపాయి ఒకడు గ్రామంలో ప్రవేశించి రామన్న భార్యను దారిచెబోగా గలభా పుట్టి సిపాయి పారిపోయాడు రామన్నపై తుపాకితో దేల్చినాడని ఆరోపించబడినది పోలీసులు సిపాయిని అరెస్టుచేసి సర్కిళ్లలో పెట్టారు దర్యాప్తు జరుగుచున్నది

బందిఖానాలో నున్న దేశభక్తులు

ఆచార్య కృపాలనీ నమోవాకములు

పడుదలు చేయుటకేలేనిచో ప్రతిజ్ఞ పైదులోనికి వెళ్లు సూచన

అలహాబాదు, జులై 27 ఇంకను భారతదేశ స్వతంత్రత ఉద్యమాలలో పాల్గొనుచున్న దేశభక్తులకు నమోవాకములర్పించుచు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ఆచార్య కృపాలనీగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు సిమ్లాసభ వైఫల్యమునకు సంబంధించిన వాగ్వివాదములు కొంతవరకు సమసిపోవుటచేత, యీ రేవలనే మనము పరిపాలనలలో సదలిపెట్టి రావలసి వచ్చిన మిత్రులవైపు మనదృష్టులు సహజముగా మరలుచున్నవి రాజప్రతినిధి ప్రకటనవల్ల నూతన పరిస్థితు లేర్పడక పోయిన యెడల మనము పెద్ద బందిఖానాయగు భారతదేశములో నుండుటకు బదులు వారితో చెరసాలలోనే యుండి నిర్బంధింపబడెవారము. సభ జయప్రదమైనను, భగ్నమైనను భారతదేశ మంతటనున్న మనసహచరులను బంధించియున్న శృంఖలాలను తొలగింపగలమను ఆశతో మనము సభకు వెళ్లియుండితిమి ఆపని మనముచేయజాలక పోయితిమి మన ప్రయత్నముల నిష్ఫలత్వమునకు, మనకు కలిగిన ఆశాభంగమునకు యిది కొలప్రమాణము కాని వారిపక్షమున మనము గావించు ప్రయత్నములు యెంతమాత్రము ఫలింపమని మన మిత్రులు విశ్వసింపదగుదురు. వారిని బంధించుచున్న శృంఖలలను మనము తొలగింపజాలనియెడల, యిటీవలివరకు వారితోకలసి మన ముఖభవిం చుచుండిన కష్టసుఖములలో తిరిగి మనము పాల్గొనుటకు ఆటంకముగా నుండునదేమియు లేదు వారనుభవించుచుండిన, ఇప్పటికిని అనుభవించుచున్న కష్టములను మనము దాటగలగుచుండుము వారెచ్చటనున్నను, వారి కేవలైనను, మనకు వారు స్వయముగా తెలిసియున్నను తెలియకపోయినను వారికి మనము నమోవాకము లర్పించుచున్నాము వారికి శుభాకాంక్షల నంపుచున్నాము వారినిగూర్చి తలపోయునపుడు మనసుండె నీరైపోవుచున్నదని వారికి నచ్చ జెప్పుచున్నాము ఇప్పుడు చెరసాలలో నేను నుభవించుచున్న వారిలో ప్రస్తుతానికి రానివారు అనేకవేలమంది కలరు ఇప్పటికి మన మనోద్యమములో వారుపడిన కష్టములు చేసిన త్యాగములు వ్యక్తులయొక్కయు, జాతులయొక్కయు, చరిత్రయందును నిర్గమించు పరమేశ్వరునికి తక్కువ ప్రతికరములు కావు ఎక్కువ ప్రతికరములైయున్నవి ముఖ్యముగా యిట్టివారికి మనము నమోవాకములు, శుభాకాంక్షలు అందజేయుచున్నాము. (అ ప్రె)

ధిక్కరించి చెయ్యవలసిన వాడైయుండాలి. తన కార్యవర్గమును రద్దుచేసి తన మాట ప్రకారమే అధికారం నెలాయించుటకు సిద్ధపడాలి రాజకీయ ప్రతిష్టంభనమును కల్పించదలంచుకొన్నప్పుడే వైస్రాయితనవీటోఅధికారమును చలాయించాలి

భారతదేశానికి నూతన రాజ్యాంగ విధానమును నిర్ణయించుటకై 6 మాసములలో తగు చర్యలను జరుపవలెను

బ్రిటిషు కార్మికపక్షము కొత్త పార్లమెంటు ఎన్నికలలో విజయము పొందినది. ఇంకనూ కార్యాలయము ఎత్తివేయబడిన్నప్పటికీ, ఇండియా కార్యదర్శి చలాయిస్తూ రాండిన అధికారములే అధినివేశ కార్యాలయమువారు ఇండియా మీద ఇకముందు నడాయింపగలరు ఇదంతా ఇంద్రజాలము ఇంత మాత్రము చేత భారతీయులు సంతృప్తపడజాలరు. ఇండియా కార్యాలయమును రద్దుచేసినంత మాత్రమున ప్రయోజనంలేదు కెనడా, ఆస్ట్రేలియా రాజ్యాలవలెనే ఇండియాకూడా ఒక అధినివేశ రాజ్యంగా పరిగణింపబడినప్పుడు సంతోషింపగలము

'గ్రాబోయే ఎన్నికలలో హిందూమహాసభవారు తమ అభ్యర్థులను ప్రతిష్ఠించి పోటీచేస్తారు గెల్చినాసరే ఓడినాసరే పోటీచేస్తారు ఇప్పటినుంచీ ప్రతి రాష్ట్రంలోను హిందూమహాసభవారు పార్లమెంటరీబోర్డులను ఏర్పాటు చేస్తారు

బెంగాలులో మంత్రివర్గము ఈరోజున కూడా ఏర్పడుటకు అవకాశమున్నది కాంగ్రెసువారు కూడా అందుకు ఆసక్తితోనే ఉన్నారు

భారతదేశానికి సాకిస్తాను ఏర్పడుట కన్నా అఖండ అంతర్యుద్ధము అంతర్యుద్ధాలు సంభవిస్తాయి. (అ ప్రె)

మద్రాస్ శాసనసభ

కాంగ్రెస్‌పార్టీ నాయకత్వము

మొదలికంటి తిరుమలరావుగారి తాత్పర్యవాక్యములు

నిడదవోలు జులై 30 "మద్రాసు శాసనసభ కాంగ్రెసు పార్టీ నాయకుడుగా నీ రాజగోపాలాచారిగారిని మరల తీసుకొనవలెనే వారు కొందరు లేకపోలేదు తెలుగు సభ్యులలోకూడా కొందరి కట్టి అభిప్రాయంలేకపోలేదు పట్టాభిగారిని గాని ప్రకాశంగారిని గాని అంగుకు నర్హుయింపడం ప్రస్తుతం కష్ట"మని మొదలి కంటి తిరుమలరావుగారు నేడు మద్రాసు నుండి కాకినాడ పోయుచూ ఆంధ్రపత్రికవిలేఖరి కలుసుకొని ముచ్చటించగా తెలియజేశారు

అనవసరము- అప్రస్తుతము

ఆంధ్ర సర్కార్యులకు లైనంపమని అడుగగా ఆనాటి బెజవాడసభలో తామూ ఉన్నామన్నారు సభాధ్యక్షత వహించిన పెద్దిరెడ్డిగారు ఆంధ్రసర్కార్యులను గురించి తెలపమనడం అనవసరమని న్ను, రాష్ట్రపట్టాభిగారు ఆ విషయమై ఉపన్యసించడం అప్రస్తుతమనిన్ని నాటి సభలో నున్నవారమందరమూ అభిప్రాయపడినామని మొ. తిరుమలరావుగారు తెలిపారు

గ్రామస్థుని మరణం

సిపాయి తుపాకి పేల్చాడు

మదనపల్లి, జులై 30 ప్రభుత్వం జారీచేసిన పత్రికా ప్రకటనవల్ల యిలా తెలుస్తున్నది మదనపల్లి సమీప వాస్తవ్యుడు మాదన్న అనేవాడు తుపాకీనుండు గాయంతో స్థానిక ఆస్పత్రిలో చేర్చబడిన వాడు కాలంచేశాడు రాత్రిపూట సిపాయి ఒకడు గ్రామంలో ప్రవేశించి రామన్న భార్యను దారిచెబోగా గలభా పుట్టి సిపాయి పారిపోగా రామన్నపై తుపాకితో దేల్చినాడని ఆరోపించబడినది పోలీసులు సిపాయిని అరెస్టుచేసి సర్కిళ్లలో పెట్టారు దర్యాప్తు జరుగుచున్నది

దేశాయికి కృతజ్ఞులమై యుండవలెను

(1 వ పేజీ తరువాయి)

సబబు ఏదో విధంగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులను బయటికి వచ్చునట్లుచేసి దేశములో సాధారణ రాజకీయ పరిస్థితు లేర్పడునట్లును, క్లిష్ట స్థితులు తొలగునట్లును చూచుట దేశాయిగారియొక్కయు, తిక్కిన అందరి యొక్కయు యుద్దేశ్యమై యుండెను,

ఘూలాభాయి లియాకతాలీ ప్రభుత్వముచేయు మొదటిపని (అది యేర్పడెయెడల) వర్కింగ్‌కమిటీ సభ్యుల విడుదలయై యుండునను మనతుకు తన ప్రభుత్వ మేర్పడువరకు వారిని విడుదల చేయరాదని వారొంబడినట్లు అర్థము చేయుట కేవలము అన్యాయము. ప్రయాదంతోకూడిన దనుటచే వారిని విడుదల చేయు బాధ్యతను తాము తెల్పుపై వేసికొనజాలరని ప్రభుత్వమువా రన్నప్పుడు ప్రతిష్టంభనము తొలగించుటకు దేశాయిగారు గావించిన సూచనకంటె వేరు మార్గము లేకపోయెను దేశాయిగారు చేసిన కృషికి మనము ఆయనకు అత్యంత కృతజ్ఞులము గానుండవలసినదే ఎందువల్ల నగా, వర్కింగ్ కమిటీ సభ్యుల విడుదల, తరువాత జాతీయ నాయకుల సభ దేశాయిగారి కృషి ఫలితమే యిని నామాటకు నేను తలచుచున్నాను దేశాయిగారు చేసిన ప్రశస్తసేవ తక్కువ విధముగా గ్రహింపబడక పోవుటకు వీలేనీయకు ఆయన సదుద్దేశ్యములను శంకించుటయు, ఆయనపై ఆరోపణలు చేయుటయు కేవలము అజ్ఞాన కరమని నాబుద్ధికి తోచుచున్నది తాము చెరసాలలలో నున్న సమయమున, ఈ మూడు సంవత్సరముల నుండి దేశ ప్రజలు యెట్టి దుర్భర దురవస్థ ఎత్తిరో యిప్పుడు చెరసాలలనుండి బయటికి వచ్చిన కాంగ్రెస్ మహా నాయకులకు తెలియజాలదు ఇప్పుడు వారికాంగి బహుచున్న ఘనమైన స్వాగతములు, ఇప్పుడున్న వారి స్వాతంత్ర్యము, పత్రికలలో వ్రాయు స్వాతంత్ర్యము మారిన వాతావరణ

స్వరాజ్యమే నాజన్మహక్కు

లోకమాన్యుని గంభీరప్రకటన

బాలగంగాధర తిలక్ జీవిత విశేషములు

ఆగస్టు 1 వ తేదీ లోకమాన్య బాలగంగాధర తిలకు అస్తమించిన దినము. ఆనాడు దేశమంతా అంధకారబంధురమైనది. లోకమాన్యుడు భారతదేశానికి చేసిన సేవ ఎన్నటికీ మరువజాలము. ఆయనలో విశ్వాన్నంతటిని ప్రేమించే గుణమున్నది. అందుకనే ఆయన లోకమాన్యుడయ్యాడు.

బాలగంగాధరతిలకు కొంకణతీరమునందున్న రత్నగిరియందు 1856 వ సం॥ లో మహారాష్ట్ర చిత్పావన బ్రాహ్మణవంశమున జన్మించెను. చిత్పావనవంశీయులు సాధారణముగా దేశసేవాదురంధరులని ప్రఖ్యాతి బడసిరి.

* * *

తిలకుకు యుక్తవయస్సు రాగానే మహారాష్ట్ర దేశమునకు కేంద్రమైనట్టిన్ పూర్వము మహారాష్ట్ర దేశమునకు రాజధానియై వెలసినట్టిన్ పూనా నగరము జేరుకొనెను. అచ్చట నూతనముగా స్థాపింపబడిన ఇంగ్లీషు విద్యాశాలలో గణితశాస్త్రోపాధ్యాయుడుగా జేరెను. కాని అనేక విప్లవభావాలతో కూడుకొన్న ఈ తిలకు ఎన్నాళ్లు ఆ బానిస యుద్యోగములో యుండగలడు? కొన్నాళ్లకు పూనాయే తన కేంద్రముగా చేసుకొని మరాటా, కేసరి అను పత్రికలను స్థాపించి రాజకీయ ప్రబోధము చేయ మొదలిడెను.

మొదట్లో కేసరి పత్రికను మహారాష్ట్ర భాషలో ప్రచురించినను, పిమ్మట క్రమక్రమముగా రాజభాష యగు ఇంగ్లీషున ప్రకటించి, దేశమంతయు ప్రచారము చేయసాగెను. మహారాష్ట్రదేశంలో జాతీయ విద్యాశాలలు అనేకము స్థాపించి, అనేకమంది భారత వీరపుత్రులను తయారు చేసెను.

తిలకుగారి 29 వ ఏట బొంబాయిలో ఆలమ్‌హుళ్యాను దొరగారి అధ్యక్షతను జరిగిన జాతీయమహాసభా సమావేశంలో బ్రిటిషువారి దౌర్జన్యము తీవ్రముగా ఖండించిరి. ఆ సభకు తిలకు వెళ్లకపోయినప్పటికీ, అంతకు పూర్వమే బొంబాయి అంతటా తిలకుగారి పేరు ప్రఖ్యాతులు ప్రతిధ్వనించెను. తిలకు, రెనడేగార్లు మహారాష్ట్ర నాయకులుగా బయలుదేరి, పత్రికల ద్వారాను, ఉపన్యాసముల ద్వారాను ప్రచండ ప్రచారము చేయుచుండెడివారు.

1889 లో బొంబాయిలో జరిగిన జాతీయ మహాసభకు తిలకుగారు డెలిగేటుగా వెళ్లిరి. ఆ మహాసభలో ఆయన యిచ్చిన ఉపన్యాసము అద్భుతము. ఆ సభలోనే తిలకుగారు మన సామాన్య స్వాతంత్ర్యసాక్షులకొరకై పరులను బ్రతిమాలుట ఆత్మగౌరవమునకు లోపమనియు, నేను స్వతంత్రుడననియు ధైర్యముతో నినాదమునుపదేశించిరి. ఆయన ఈ సందేశమును దేశమంతటా వ్యాపింపజేసి, కాంగ్రెసును అతివాద ధోరణిలోనికి లీసుకొనివచ్చెను.

తిలకుగారి ఈ అతివాద ధోరణి మితవాదులను గోఖ్లె, వెనర్జీ మొదలగు వారికి భయంకరముగా కాన్పించెను. తిలకు మాటలలోనే గాక క్రియలలో కూడా హింసాప్రసక్తి లేదనియు, భారతదేశ దాస్యవిముక్తికి హింసనే యుపయోగించవలెనని నమ్మేవారిలో తిలకుకూడ ఒకడనియు, గోఖ్లే, వెనర్జీ గార్లు తలచుచుండెడివారు.

1890 లో కేసరి పత్రికలో తిలకుగారు వ్రాసిన ఉద్రేకపూరిత వ్యాసంవలన ఆ పత్రికలు 20 వేల కాపీలు ఖర్చయినవి. దానితో దేశంలోని మారుమూలలకుకూడా ఈయన ప్రచారముసాగెను.

* * *

కాంగ్రెసు అంతకు పూర్వము మితవాదధోరణితో కూడిన వేదాంతులతోనిండియుండెడిది. కాంగ్రెసులో రాజకీయముగా స్వాతంత్ర్యబీజమునాటినవారు తిలకుమహాశయుని ప్రచారమువల్లనే, కాంగ్రెసు సందేశము ఆరోజులలో పాటుపడు జనమునకుకూడా ప్రాకగల్గెను.

కొప్ప మేధస్సు, గాంభీర్యము, వాదనాశక్తి ఆయనలో మూర్తీభవించుచుండెడివి. ఏకార్యమునైన చేయదలచిన, దానిని గురించి ముందు నిశ్చలతపహించి, ఆలోచించును. అప్పుడాయనకు తప్పక అంతర్వాణియండి సందేశమువచ్చెడిది. ఇదేనేడు గాంధీమహాత్ముడవలంబించుచున్న అమోఘమైన శక్తి. అందువల్లనే తిలకు లోకమాన్యుడయ్యెను.

బాలగంగాధరుడు భారతదేశ స్వాతంత్ర్యముకొరకు మహారాష్ట్ర వీరుల పురాతన గాథలను జెప్పి ప్రజలలో విప్లవభావాలు కలుగజేయుచుండెడివాడు. 1893 లో పల్లెలు మొదలుకొని పట్టణవాసములవరకు మహారాష్ట్ర దేశంలోని అన్నిగ్రామాలలోను జరిగిన గణపతిపూజ (వినాయకచవితి) సందర్భములలో హిందువులుచేయవలసిన విగ్రహములను ప్రచారముచేస్తూ, తాళింఖానాలు మొదలగునవి స్థాపించి, అట్టి పుణ్యదినములలో అనేక దేశహితకార్యములను చేయించెను. ఈ విషయము లన్నిటిని కేసరిలో ప్రచురించుచుండెడివారు. ఈసందర్భంలో ముస్లిం సోదరులు చేయుచున్న గోవధను అరికట్టుటకు తీవ్రప్రచారముచేసి, కొంతమందిని తన శిష్యులనుగా తయారుజేసి, గోవధ నిషేధ సంఘములను స్థాపించెను. సర్వజన సభలో గోవధను అరికట్టుటకు అనేక ఉపన్యాసము లిచ్చెను. దీని ఫలితముగా సర్వజన మహాసభనుండి ముస్లిములు రాజీనామా నిచ్చిరి. తిరిగి ఆ సభలో హిందువుల సెక్కువ జేర్చెను.

వీరులవర్ధంతి

మహారాష్ట్రదేశము నిల్పిన శివాజీ మొదలగు మహారాష్ట్రవీరుల వర్ధంతులను చేయవలసినదని తిలకు ఆజ్ఞాపించెను. 1895 లో, శివాజీకోటలలో రాజధానియైన రాయఘర్‌లో శివాజీ వర్ధంతిని జరుపుటకు నిశ్చయించి, సభ దిగ్విజయముగా జరిపెను. ఈ సందర్భములో తిలకు యిచ్చిన ఉపన్యాసము చాల ఉద్రేకభరితముగా నున్నది.

"ద్రోహబుద్ధితో శివాజీని చంపదలచి పులిగోళ్లతో వచ్చిన అఫ్‌జల్‌ఖానును, ఈ మహారాష్ట్రవీరుడు శివాజీయే ఆ అఫ్‌జల్‌ఖానును చంపుట కొప్ప ఆశ్చర్యకరము. ఇట్లు శివాజీ అఫ్‌జల్‌ఖానును చంపుటవలన ఏమైన పాపమునకు గురియైనని మీ భయము కాబోలు. అట్టిసందియ మక్కరలేదు. శత్రుసంహారము తుదవరకు చేయవలయును. శత్రుశేషము నుంచరాదని మహాభారతములో కూడా చెప్పబడెను. సాధుస్తుతి భగవంతుడైన శ్రీకృష్ణుడు అర్జునునకు బోధించినదేమి? గురువులు, తండ్రులు, సోదరులు మొదలగు వారిని వధించినందువల్ల అర్జునుడు ఏమిపాపము నందెను! ఇట్లు శత్రుసంహారము చేయుట మన విధి! ఇటు వధించుట మన స్వార్థము కొరకుగాదు. అని శ్రీకృష్ణుడు చెప్పలేదా? కంజి! స్వార్థపరులవలె నుండక త్యాగపరులై పరులకొరకు మన నన్న భారతమాతను విడిపింపనడుము కట్టండి! మీకు అధైర్యము తోడుచో, మరొక సారిపవిత్రమైన భగవద్గీతను చదివి రంగమున కురుకుడు." అని ఉపన్యసించెను. ఇంతకన్న తిలకు తీవ్రవాది అని చెప్పుటకు వేరె బుజువులంచులకు? మహారాష్ట్ర వీరుడైన ఛత్రపతి శివాజీ కొండ ఎలుకగాదు—భారతమోనుడు అని తిలకు గర్జించి చాటాడు.

క్షామము

1896, 97 సంవత్సరములలో దక్కను లోనే గాక దేశమంతట క్షామము ప్రవేశించి ప్రాకుట మొదలు పెట్టెను. క్షామ నివారణార్థము లోకమాన్యుడు పడిన కష్టములు వర్ణనాతీతము. 1897 లో బొంబాయి రాష్ట్రములో ప్లేగు వ్యాపించి పీడించుచుండెను. వెంటనే లోకమాన్యుడు తన స్వదేశము, పూనా విడిచి, బొంబాయి పరుగెత్తెను. అచ్చట ఈ ప్లేగు సందర్భములో సర్వజనసభ ద్వారా సేవ చేయుట మొదలుపెట్టెను. మన ప్రభుత్వము ఈ ప్లేగు నివారణలో ఏమియు సహాయము చేయలేని పరిస్థితులలో, తిలకు రాష్ట్రమంతట్ల ప్లేగు ఆసుపత్రులు నిర్మించి వ్యాధి నివారణోపాయములకు మిక్కిలి కష్టపడెను. ఈ సమయంలోనే తన కేసరి పత్రికలో బ్రిటిషు ప్రభుత్వము నిర్లక్ష్యము అనేక వ్యాసములు వ్రాసెను. "ప్రభుత్వము ప్రజల నౌకర్యములు కొరకు గాని, దేశాభ్యుదయమునకు గాని ఏమాత్రము తోడుపడక, పైగా హింసాపుల పవిత్ర కార్యములలో అనవసరముగా జోక్యము కలుగజేసుకొనుట, ప్రభుత్వము యొక్క అసమర్థతను బల్లడి చేయుచున్నదని" ఒక చోటిలో వ్రాశాడు.

1897 జూన్ నెలలో పూనాలో దామోదర్ చేప్కార్ అను మహారాష్ట్ర నిత్యవన ప్రసిద్ధుడు నిచే యిద్దరు ఆంగ్లేయులు హత్యచేయబడిరి. ఈ హత్యకు ముఖ్య కారణము లోకమాన్యుని కేసరి గర్జనలే ఈ యువకుని రక్తమును పొంగింపజేసి హత్యగావించినవని ప్రభుత్వము, ఈ కేసరి గర్జనలకు తిలకు రాజద్రోహనేరము క్రింద 18 నెలలు శిక్షవిధించిరి. కోర్టులో పంచాయతులుగానున్న ముస్లిరు హిందువులు తిలకు నిర్దోషియని అరచుచుండినను, మిగిలిన ఆరుగురు ఆంగ్లేయులమాట ప్రకారము జడ్జీగారు తిలకుకు శిక్ష విధించక తప్పనదిగాను. తిలకు 18 నెలలు శిక్ష ననుభవించిన పిమ్మట 1893 సెప్టెంబరు 6 తేదీని విడుదలజేసిరి.

అతివాదుల నాయకుడు

జైలునుండి యివతలకు రాగానే భారతజాతీయమహాసభలోని అతివాదులందరికి నాయకుడయ్యెను. జైలునుండి విడుదలైన వంటనె మద్రాసులో జరిగిన దేశీయ మహాజనసభకు హాజరై, అచ్చటినుండి సింహళం వరకు యాత్ర గావించెను.

1905 లో బంగ్లారాష్ట్ర విభజనకు ప్రభుత్వము ఏర్పాట్లు గావించుచున్నది. దానిని బంగ్లాదేశీయులు దేశద్రోహంగా జేసి, ప్రభుత్వమును నిరసిస్తూ ఈ తీర్మానములను చేసెను. (1) విదేశవస్తువులను బహిష్కరించుట, (2) దేశభాషను ప్రోత్సహించుట, (3) ప్రభుత్వోద్యోగములు చేయకుండుట. ఈ ప్రకారము బంగ్లారాష్ట్రమేగాక భారతదేశమంతా చేయవలెనని నోళ్లెగారి అధ్యక్షతను జరిగిన దేశీయ మహాసభలో తీర్మానించిరి. ఈ స్వదేశ మంత్రము నేనారాజీ 1906 లో తన అధ్యక్షతక్రింద జరిగిన కలకత్తా కాంగ్రెసులో జపించెను.

1907 లో కొందరు మితవాదులచే కుట్రపన్నబడి కాంగ్రెసు మహాసభను ఆ సంవత్సరము రాష్‌బిహారీఘోషు యాజమాన్యమున సూరత్‌లో జరిపిరి. తిలకు వారి అనుచరులు ఆ కలకత్తా తీర్మానములను తిరిగి సూరత్ కాంగ్రెసులో ఏకగ్రీవముగా తీర్మానించవలయుననియు, లేనిచో ఘోష్ అధ్యక్షతను తాము మంగళగిరించమనియు చెప్పిరి. కాని మితవాదులు అంగీకరించలేదు. సూరత్‌లో ఆవిధముగా పోట్లాడి అతివాదులు, మితవాదులు పూర్తిగా విడిపోయి, 1905 లో తిరిగి ఏకమైరి. ఈసమయమున తిలకవాదము ధర్మము, న్యాయము అని దేశీయ పత్రికలన్నీ పొగడెను. తిలకుప్రభుత్వమునందుగాని, కాంగ్రెసునందుగాని ఏదైన అన్యాయము కనబడినచో నిర్భయముగను, నిష్పాక్షికముగను కేసరి, మహారాష్ట్రపత్రికలలో విమర్శించెడివాడు. 1907 లో సూరత్‌లో జరిగిన కాంగ్రెసు విచ్ఛిన్నమగుటకు కారణము తీవ్రవాదియగు తిలకే కారణమని మితవాదులు చెప్పుదురు. మితవాదులు ప్రభుత్వమువారి యనుగ్రహపాత్రులగను అతివాదుల ఆగ్రహపాత్రులగు నైరి.

ఆరు సంవత్సరాల శిక్ష

1908 లో ఒక బెంగాలీ యువకుడు కెన్నడీ దొరలను హత్యగావించెను. ఇటువంటి హత్యయే 11 ఏండ్లక్రితం మహారాష్ట్రంలో చేప్కార్‌వల్ల జరిగెనంటూ, ఆ మహారాష్ట్ర బెంగాలీ యువకులను యిద్దరినీ పొగడ్తూ కేసరిలో వ్యాసమువ్రాసెను. అందుచే 1908 లో తిలకుగారు తిరిగి రాజద్రోహ నేరముక్రింద ఆరెస్టు చేయబడి 6 నెలల్లు కిందట నిచ్చిన కారాగారవాసశిక్ష విధించబడెను. మొదట బర్మాతీజెయిలులోనుంచి, తర్వాత బర్మాలోని మాండలే జైలునకు రహస్యముగ తీసుకొనిపోయిరి. మాండలే తీసుకొనివచ్చిన తర్వాత తిలకుగారికి కఠినశిక్ష పడినది. చదువుకొనుటకు పుస్తకములు మొదలైనవి యిచ్చుచుండిరి.

ఈ మాండలేజైలులోనే అమూల్యమైన, శ్రీ కృష్ణభగవానునిచే చెప్పబడిన భగవద్గీతకు వ్యాఖ్యానము వ్రాసెను. ఈ వ్యాఖ్యానము శ్రీ శంకరాచార్యులగారి వ్యాఖ్యానముతో సమానంగా నుండెనని పెద్దలు చెప్పుదురు. తిలకుగారు మాండలేయందున్న సమయంలోనే, ఆయనభార్య తాపీబాయి స్వర్గస్థురాలాయెను. తిలకుగారు ఈ దుర్వార్తను విని ఎక్కువగా విచారించలేదు. తిలకు ఎంత విప్లవకారియో అంత వైరాగ్యశీలుడు, కర్మయోగియూ. ఎంత వైరాగ్యశీలియో అంత ప్రవృత్తిపరాయణుడు.

గ్రంథరచన

లోకమాన్యుడు లోకోత్తరమగు మృగశిరనక్షత్రం (Orion) అను గ్రంథమును చాలా విశ్రాంతియందు వ్రాసి, ఋగ్వేదము క్రీస్తుశకమునకు పూర్వము, కనీసం నాల్గు వేల సంవత్సరములక్రింద నుండినట్లు బుజువుచేసెను.

1897 లో వెదసాలయందుండి Arctic Home in the Vedas) వేదముల యందలి యార్యుల ఉత్తర ధ్రువ నివాసము, అను పుస్తకమువ్రాసి అందు అనేక యుక్తుల ద్వారా ఆర్యులు ఉత్తర ధ్రువ ప్రాంత నివాసులని బుజువుచేసెను. కేవలం ఈ అపాధారణ ప్రజ్ఞా విశేషములకు పాశ్చాత్యులకూడ అచ్చెరువొంది కీర్తి గ్రంథములను ప్రమాణముగా తీసుకొనిరి.

పూనా నగరములో ఫ్లాయి బాబా మహారాజు అను ఒక బ్రహ్మచారుడు చనిపోగా, పుత్రులు లేకపోవుటచే, ఆతని ఆస్తినంతను తిలకుతో మరి నల్గురిని, ధర్మపాలకులుగానుంచి, ఒకకుర్రవానిని దత్తత చేయవలసినదిగా వీల్లువ్రాసిపోయెను. కాని బాబాగారి భార్య కొంతమంది దుష్టులు పలుకులు విని తిలకుగారు చెప్పినట్లు నడవకొనక, తిలకుపై బావా వేసెను. ఈ ఆస్తినంతను తిలకు ధర్మకర్తృత్వతో పరిపాలించుచుండెనని క్రిందికోర్టులన్ని తిలకుకోషయని తీర్పుచెప్పి శిక్ష విధించెను. తిలకు బొంబాయి హైకోర్టు కపీలుచేసి తుదకు విజయము గాంచెను.

లండన్ ప్రయాణం

1914 లో ప్రపంచ మహాయుద్ధము చెలరేగింది. ఆ సమయంలో 1915 లో తిలకు మహారాష్ట్రంలోని పల్లెపల్లెలకు బాయి యాదగుపులను ప్రజలకు కలిగే లాభనష్టములను ప్రచారము చేయుచుండెను. బొంబాయి దొరతనమువారు తిలకు ఉపన్యాసములు రాజద్రోహకరమైనవని 10 వేల రూపాయలు అపరాధము విధించగా, తిలకు హైకోర్టుకు అపీలుచేసెను. హైకోర్టువారు వీరి ఉపన్యాసములను పరిశీలించి రాజద్రోహ పూరితమైన ఉపన్యాసములు గావని జరిమానాను కొట్టివేసిరి.

ఆస్తినంతను తిలకుతో మరి నల్గురిని, ధర్మపాలకులుగానుంచి, ఒకకుర్రవానిని దత్తత చేయవలసినదిగా విల్లువ్రాసిపోయెను. కాని బాబాగారి భార్య కొంతమంది దుష్టుల పలుకులు విని తిలకుగారు చెప్పినట్లు నడవకొనక, తిలకుపై బావా వేసెను. ఈ ఆస్తినంతను తిలకు ధర్మకర్తృత్వతో పరిపాలించుచుండెనని క్రిందికోర్టులన్ని తిలకుకోషయని తీర్పుచెప్పి శిక్ష విధించెను. తిలకు బొంబాయి హైకోర్టు కపీలుచేసి తుదకు విజయము గాంచెను.

లండన్ ప్రయాణం

1914 లో ప్రపంచ మహాయుద్ధము చెలరేగింది. ఆ సమయంలో 1915 లో తిలకు మహారాష్ట్రంలోని పల్లెపల్లెలకు బాయి యాదగుపులను ప్రజలకు కలిగే లాభనష్టములను ప్రచారము చేయుచుండెను. బొంబాయి దొరతనమువారు తిలకు ఉపన్యాసములు రాజద్రోహకరమైనవని 10 వేల రూపాయలు అపరాధము విధించగా, తిలకు హైకోర్టుకు అపీలుచేసెను. హైకోర్టువారు వీరి ఉపన్యాసములను పరిశీలించి రాజద్రోహ పూరితమైన ఉపన్యాసములు గావని జరిమానాను కొట్టివేసిరి.

పిమ్మట తిలకు రెండవసారి అక్రమముగా కేసు పెట్టినందులకు కిరోలువారు మానహష్టపు దావా వేయుటకు అవకాశ మిచ్చెను.

1919 న్యూఢిల్లీ సెంట్రల్ లెజిస్లేటివ్ యాక్టును పరిశీలించి నిమిత్తము కాంగ్రెసు తిలకు నాయకత్వమున కందరి సభ్యులను అందము పంపెను. ఆప్పటికి తిలకు పిలాలు రేసు నిమిత్తము అలహాబాదులో నుండెను. ఆ సందర్భమున తిలకు జాయింటు సెలక్టు కమిటీలో ఆక్టులోని పలు అంశములను చెప్పుచూ, భారతీయులు కష్టపడుచున్న, స్వరాజ్య లేమిచే వీరు పడుచున్న బాధలు అచ్చటి యూరోపియను సభ్యులందరికి తెలియపరచెను పిమ్మట హిందూదేశమువచ్చి స్వరాజ్య ప్రచారమును మొదలుపెట్టెను.

1916 లో లక్నో, 1917 లో కలకత్తా నగరములలో జరిగిన కాంగ్రెసు మహాసభలకు హాజరై స్వాతంత్ర్యోపదేశమును పునశ్చరణ చేసెను.

తిలకు హిందూ మతోద్ధరణకు కంకణము కట్టుకొన్నను, హిందూ ముస్లిం సఖ్యతకు తీవ్రకృషి చేసెను. గాంధీగారు కొన్ని సమయములలో తిలకు నా గురువు అని చెప్పిన మాటలు కలవు.

అమృతసర్ కాంగ్రెస్

1919 అమృతసర్‌లో జరిగిన కాంగ్రెసుకు తిలకు గాంధీలు యిరువురు సమావేశమై ముఖ్యముగ యిరువురి భేదాభిప్రాయములను చర్చించుకొనిరి. 1920 లో కాంగ్రెసు గాంధీగారి అహింసాత్మకమైన సహాయ నిరాకరణమును అంగీకరించి, ఆగస్టు 1 వ తేదీని సహాయ నిరాకరణ దినముగా ప్రకటించెను. ఆ దినము నే అనగా ఆగస్టు 1 వ తేదీనే బొంబాయి నగరంలో లోకమాన్య బాలగంగాధర తిలకు అస్తమించెను. లోకమాన్యుని భౌతిక దేహము కొప్పయదారే గింపుతో స్మశానమునకు పోయెను. గాంధి, జవహర్‌లాలులుసహా ఈ ఊరేగింపులో వాల్గొని తమ దుఃఖమును చెలిబుచ్చిరి. ఊరేగింపులో 10 లక్షల మంది ప్రజలు పాల్గొనినని పత్రికలు పంపిణీలు తెలిపి ఆత్మగళలో వ్రాసెను.

లోకమాన్య బిరుదాంకితుడు వ్యక్తి మహారాష్ట్రులలోనే గాక, భారతదేశంలో లేకుండా—పుట్టకు. తిలకు ప్రజానాయకుడు—పండితోద్ధారి— కర్మయోగితో పరోపకార ధురంధరుడు — సత్యసంధుడు — ధైర్యసాహసాన్వితుడు సంపన్నుడు—రాజకీయ వేత్త. ఒట్టి మహాధీరుని నాయకత్వమును గహించలేక, బ్రిటిషువారేగాక, కొందరు భారతీయులేకి అడ్డుతగులుటను మిక్కిలి విచారకరము.

'రెస్పాన్సివ్ కోఆపరేషన్'

తిలక్ రాజకీయసిద్ధాంతం

లోకమాన్య బాలగంగాధరతిలకు అనగానే "రెస్పాన్సివ్‌కో - ఆపరేషన్ - డెడ్‌లాక్స్ - సెల్ఫ్ డిటర్‌మినేషన్" అనే సూక్తులు జ్ఞాపకము వస్తవి.

ఇండియా బిల్లు ఇంకా రాజశాసనము కాకపూర్వమే తిలకు మహాశయుడు ఇంగ్లాండునుంచి ఇండియావచ్చి వేసినాడు. పయిమూడు సూత్రములూ అవలంబించవలెనన్నాడు. అంతకన్నా భారతీయులకు అప్పటిలో తరణోపాయము లేదన్నాడు. ఆసంవత్సరమే (1919) శీతకాలములో అమృతసర్ కాంగ్రెస్ మూసినాడు. ఈ మాట కాంగ్రెస్‌లో చలామణి ఆయనకు అయ్యేట్లు కనిపించలేదు.

ఒక చెంప అనిబిసెంటమ్మ ఇండియా శాసనము అమలుపరచగానే హిందూప్రజలు సహకారముచేయవలెనని ఉద్ఘాటించినది. రాబోయేదున్న ఇండియా శాసనమువల్ల హిందూదేశములో స్వరాజ్యము ఏర్పడుతున్నదనే చెప్పివేసింది. బ్రిటిషువారితో సంపూర్ణ సహకారము చేయవలసిందే నన్నది. మరొక చెంప గాంధీమహాత్ముడు బయలుదేరి సమస్తానికీ సహాయ నిరాకరణము అనే ప్రచారము ఆనేకుశితాచలపర్యంతమూ చేయసాగినాడు. ప్రజలు బిసెంటమ్మను తిరస్కరించినారు. రాజకీయముగా ఆమెకు నామరూపాలు లేకుండా పోయినవి.

గాంధీ మహాత్ముడు చెంట ఆ కొండంతే సాయిబును, పాకిస్తానీని వేసుకొని సహాయ నిరాకరణ ప్రచారము ఆరంభించేరికి సామాన్య జనానికి ఆతడు తలపెట్టిన సహాయ నిరాకరణము అవలంబనీయముగా కనబడ్డది. కాని మేధాసంపన్నులు- అందులో విద్యావంతులయిన మేధాసంపన్నులు- జనసామాన్యముతో ప్రత్యక్షసంబంధములేని మేధాసంపన్నులు మాత్రము మద్రాసు రాజధాని నగరములోనూ కలకత్తానగరములోనూ తిలకునే అనుసరించడానికి సన్నద్ధులయినారు.

మహారాష్ట్రులు అటూ ఇటూకాకుండా ఉండిపోయినారు. విద్యావంతులుతిలకు పక్షమే నచ్చింది. కాని ప్రజానీకము గాంధీమహాత్ముణ్ణి అనుసరించేట్లే తోచింది. ఆప మయ ములో ఆంగ్లులు ఉపేక్షాభావముతో ఉండుకొన్నారు. అందుకు కారణము లేకపోలేదు. తిలకుమహాశయుడు మద్రాసు గోఖ్లేహాలులో ఆంధ్రమహాజనము అర్పించిన సన్మానపత్రానికి సమాధానము ఇచ్చుగా "రాష్ట్రీయులు భాషా ప్రయుక్తములుగా ఉండేటము అవ్యవసరమే అదినా ధ్యేయమే. కాని స్వరాజ్యము వచ్చిన తరువాత దూరదృష్టితో చూడవలెను కాని ఇప్పటికాదు" అన్నాడు. ఇందుకు ఆంధ్రులు ఏనమస్సులో నొచ్చుకొన్నారు. ఆంధ్రనాయకులు తిలకు మితవాది అవుదునన్నాడా అని ఆశంకించినారు. అందువల్ల తిలకు సిద్ధాంతము పిమయము ఊచేయించినారు. సందేహము వచ్చినప్పుడు ఉపేక్షించి ఊరుకొనడము గ్రీష్మంతుల లక్షణము.

ఇటువంటి క్లిష్టపరిస్థితులలో ఒకరిద్దరు సన్నిపాత అనుయాయులయినా అనుసరిస్తారో అనుసరించరో ఇద మిత్థముగా తెలియని సమయములో, తిలకు మహాశయుడు కాంగ్రెసు డెమోక్రాటిక్ పార్టీ అనే సంస్థను తలపెట్టినాడు. మద్రాసులో ఆనాటి మహామేధాసంపన్నులు (హిందూ పత్రికా సంపాదకులు) కస్తూరి రంగయ్యంగారు - మహావేత్త - న్యాయవాది దక్షుడు శ్రీనివాస అయ్యంగారు సేలంకసరి రాజగోపాలాచార్యులు సహోదరులన్నారు. అటు కలకత్తాలో చిత్తరంజన్ దాసు, బిపిన్‌చంద్రపాల్ 'హోంరూల్' అన్నారు. ఇదంతా 1920 సంవత్సర ఆరంభములో జరిగిన విషయము.

కాని గాంధీమహాత్ముని సహాయ నిరాకరణోద్యమమహాప్రవాహము నెల్లుపలయి దేశాన్ని ముంచివేస్తున్నది.

శ్రీనివాస శిరోమణి

1920 వ సంవత్సరము జులై 23 వ తేదితో తిలకు మహాశయుడికి ఆరవైనాల్గు సంవత్సరములు నిండిపోయినవి. అప్పుడు ఆయన బొంబాయిలో ఉన్నాడు. అరవైనాల్గో జన్మదినము జరిగిపోగానే ఆయన జ్వరపడితుడయినాడు. రెండుమూడు రోజులయ్యేసరికి అది సన్నిపాత జ్వరములోకి మారిపోయినది. ఆ సన్నిపాతములోకూడా ఆయన "కాంగ్రెసు-రిజిస్టర్‌కో ఆపరేషన్" అని కేకలు వేయసాగినాడు. "కలకత్తా కాంగ్రెసుకు వెళ్లండి రైలుబండి ఏర్పాట్లు చేసినారా?" అని ఒకప్పుడు అనేవాడు. "నేను ఇంకా అయిదు సంవత్సరాలు బ్రతిస్తాను. భయపడద్దు" అని మరొకప్పుడు సన్నిపాతములో కేకలు పెడుతూ ఉండేవాడు. "బిపిన్‌పాల్ భారతమాతను ఇచ్చినారా లేదా?" అని మరొకప్పుడు ప్రశ్నిస్తూ ఉండేవాడు. ఆ సన్నిపాతములోనే "1818-1918 వంద సంవత్సరాలయి భారతమాత చేతిలో బానిసత్వము చేయడము మొదలుపెట్టి" అని విలపించేవాడు. "శ్వాసాంతముదాకా "రెస్పాన్సివ్ కోఆపరేషన్ తప్ప మరొక పాయము" అన్నాడు.

అటువంటి ప్రాణప్రయాణ సమయములో—ఇంకు రోజులకు ప్రయాణ సమాప్తము అయిపోతుంది అనగా తిలకు మరొకడానికి గాంధిమహాత్ముడు వచ్చినారు. ఆగముకుడులో తిలకు మంచి స్మృతిలో ఉన్నారు. పరధ్యాలో "మహామ్మదియులు ఒక్కరుకూడా ఎన్నికలలో పోటీచేయరు. హిందువులు మహమ్మదీయులకు సాయము చేయవలెను. అందువల్ల నయినా సహాయనిరాకరణము హిందువులు అవలంబించవలెన"న్నాడు. అప్పుడున్నూ తిలకు మహాశయుడు సహాయ నిరాకరణోద్యమానికి అంగీకరించలేదు. "మహమ్మదీయులందరూ పోటీచేయరనుకోవడము పొరపాటు, పోటీచేస్తారు," అని జవాబు జెప్పినాడు.

ఆ తరువాత రెండు రోజులకు జులై 31 వ తేదీ అర్ధరాత్రమప్పుడు తిలకుమహాశయుడు దేహలీలను త్యజించినాడు.

జీవితాంతమునకూడా "రెస్పాన్సివ్ కోఆపరేషన్" అని పలవరించిన పలవరింపు ఏమిటనేదే ప్రశ్న.

అంతవరకూ స్వరాజ్యకోసము ఆందోళనము అంతా బయటస్థలాలలో జరుగుతూవచ్చింది. తీర్మానాలు చేయడముతో సరిపోయింది. కొత్త శాసనసభలు ఏర్పడగానే జాతీయవాదులందరూ ఎన్నికలలో పోటీచేసి శాసనసభాధ్యక్షులు అయి అంతవరకూ బయట చేసిన ఆందోళనము శాసనసభలలో చేయవలెనని అభిప్రాయము. స్వరాజ్యాందోళనము వివిధరాష్ట్రాలలోనూ శాసనసభా వేదికల మీదనుంచి జరగవలెనని ఆయన కోరిక. ప్రాయము. శాసనసభలను బహిష్కరించడము అంటే రాజకీయముగా జాలీయవాదులు పనిచేయడము అని ఉద్ఘాటించినాడు. శాసనసభలను బహిష్కరించవలసిందని ప్రచారము చేసినంతమాత్రాన - జాతీయవాదులు శాసనసభలు ఎన్నికలలో పోటీ చేయనంతమాత్రాన - శాసనసభలు ఖాళీకావు. అంతేకాదు. బ్రిటిషువారి దాస్యాన్ని కోరేవారు శాసనసభలను ఆక్రమించుకొంటారు. వారు శాసనసభలను ఆక్రమించుకోవడానికి ప్రభుత్వమున్నూ సహాయముచేస్తుంది. అందువల్ల బయట ఆందోళనము చేయడానికిన్నీ అవకాశము లేకుండాపోతుంది. ప్రజాస్వామ్య రాజ్యము సుస్థిరము కావడానికి బంగారు అవకాశములు ఎక్కువ అవుతవని తిలకు మహాశయుని అభిప్రాయము.

సహాయ నిరాకరణము అనేది ఆయనకు కొత్తవిషయముకాదు. ఎదురూ ఏ హిందువులోనే ఆయన సహాయ నిరాకరణాన్ని గురించి ఎంతో చివరిలో చెప్పినాడు. 1907 సంవత్సరములో ఉపన్యసిస్తూ ఈ విధముగా చెప్పినాడు.

"ఈ బ్రిటిషు రాజ్యనిర్వహణము అంతా కొనసాగుతుంది ఇంగ్లీషువారు సాగిస్తున్నారు. వారికి రాజ్యనిర్వహణములో మనము సాయము చేస్తున్నాము. మనము వారికి తాబేదారులుగా పనిచేస్తున్నాము.. విదేశీయులు మనలను పాలించకుండా చేయడానికి మనకు తీర్మానిస్తూలేదా? ఆత్మబలములేదా? అట్లా చేయడమే బహిష్కారము, బహిష్కారము అనేది రాజకీయముగా దివ్యాయుధము.

రెవెన్యూను వసూలుచేయకుండా చేదాము. ప్రశాంతముగా కూర్చుందాము. హిందూదేశపు ధనబలముతో మానవబలముతో హిందూదేశపు సరిహద్దులను దాటి పోరాటము సాగించకుండా చేదాము. రాజ్యనిర్వహణము సాగనీయకుండా చేదాము. న్యాయనిర్వహణము సాగనీయకుండా చేదాము. మన న్యాయస్థానాలను మనము స్థాపింతాము. అవసరమయినప్పుడు నిస్తులు ఏర్పరచేదాము.

ఇదంతా మీరు ఏకము అయి చేయగలరా? ఇట్లా మీరు చేయగలిగేట్లయితే ఆ మరునాటినుంచి మీరు స్వతంత్రులు అవుతారు"

ఈ విధముగా 1907 లో ఉపన్యసించిన లోకమాన్యుడు తిలకుమహాశయుడు 1920 సంవత్సరములో ఇండియామంత్రి తంతివ్వారా జాతీయవాదులు "రెస్పాన్సివ్‌కో ఆపరేషన్" అవలంబిస్తారని తెలియజేసినాడు. బొంబాయిలో అశేష జనమధ్యములో నిలుచుని "రెస్పాన్సివ్‌కో ఆపరేషన్" ఇది అని ఎలుగెత్తి దిక్కులు పిక్కటిల్లిపోయేట్లు ఈ విధముగా చెప్పినాడు.

"మనము సహకారము చేయడానికి సన్నద్ధులము. అయితే సహకారముచేయడానికి ఏమీ లేకపోతే సహకారముచేయము. సార్వభౌముడు ప్రజలూ - అధికారవర్గమువారూ పరస్పరమూ సహకారము చేయవలసిందని కోరినాడు..... హిందూదేశ చేయుకుకోసము హిందూప్రజలు సహకారము చేయడానికి సన్నద్ధులు కావనడమన్నా అపయశస్సు మరొకటి ఉండదు. సార్వభౌముడి అభిప్రాయము ప్రకారము చేసేను అధికారవర్గానికి ముంగుగ్రహ ప్రద్ధలతో ఉండవలెను చేయుటలు విషయము ఆతరువాత. ..... ముందుగా అధికారవర్గమువారు ఏ ఏ విధాలా మనకో సహకారము చేస్తారో ప్రకటిస్తే ఆ తరువాత మనము ఏ ఏ విధముగా సహకారము చేసేదీన్నీ తెలియజేస్తాము. సహకారము అనేది పరస్పరముగా ఉంటుంది."

ఇది రెస్పాన్సివ్ కోఆపరేషన్ అని ముక్తసరిగా చెప్పవచ్చును. ఏ

In Sharp Focus!

కొహినూర్ "బన్సీ" పాపులైన్సు పట్టులు లౌడుర్కాని. "182" సటిన్‌డక్‌లో పట్టిన లాగులను ధరించి. "హార్బింగర్" కేంబ్రిక్‌లతో తయారైన ప్రాకులు, బ్లౌసులు వేసుకొని గడప దాటితే పదిమంది మిమ్ము అబ్బురంగా చూచి పొగడుతారు. అవి సాదాలోను, అనేక రకాల రంగులలోను దొరకుతవి.

Kohinoor

KOHINOOR MILLS COMPANY LTD.

Enquiries to:—
V. S. APTE & SONS Mulji Jetha Market BOMBAY 2

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7 సారంగపాణి కోవిల, తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి: 15 పుళియపిళ్లైవీధి, తెప్పకుళం. P. O.

అర్ధ సంవత్సరవారీ డివిడెండ్లు (లాభములో భాగములు) మీ ఇంటివద్దకు తెచ్చి ఇయ్యబడును

నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చు మొదటి విక్టరీ ఋణము (1957) విషయములో 11 నెలలోపుగానే 112 కోట్ల రూపాయలకు పైబడిన మొత్తము ఋణముగా నియ్యబడినది. ఇది 1945వ సం॥ ఫిబ్రవరిలో తిరిగి తీసికొనబడినది

నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చు (1959-61) రెండవ విక్టరీ ఋణము మొదటి ఋణము సందర్భములో మాదిరిగానే అధికరదమైన నిరతుంపిన జాకీయేయుటచున్నది ప్రస్తుతము కొప్ప లేక కొద్దిపాటి పెట్టుబడిదారులకు మిదాల రద్రమైన పెట్టుబడి. మీరు ఎంత మొత్తమునైనను ఋణముగా నీయవచ్చును

ఈ ఋణమునకు ఇండియాకేంద్ర ధనము సహాయపడుచున్నది. 1959వ సం॥ ఆగస్టు 15వ తేదికంటె ఆలస్యముగా. 1961వ సం॥ ఆగస్టు 15వ తేది కంటె ముందుగా కాకుండను అనిలు చెలువు తిరిగి చెల్లింపుచుట గవర్నమెంటువారు హామీయిచ్చిరి. ఇప్పటికి. అప్పటికిని మధ్య మీ మూలధనమును తిరిగి పుచ్చుకొన కోరునెడల అన్ని సమయములందును నచరు ఋణము మార్కెటులో యెప్పుడు పడితే అప్పుడు క్రయమగును

సంవత్సరము 1లో నూటికి 3 చొప్పున వడ్డీ నుండ అరాయపు పన్నును తిరివేయగా మిగిలినది. ప్రతి అర్ధ సంవత్సరమందును—

అగస్టు 15వ తేదీనకు మరియు 15వ తేదీనకు—చెల్లింపబడును. దరిదాపు వారంటు. మీ పైదలాసమునకు సంబంధము. దానిని తెచ్చుకొనుటకిగానే మీ మీద డబ్బును పుచ్చుకొనవచ్చును. మీ పెట్టుబడి ఇండియాకేంద్ర యూద్ర ప్రభుత్వములకు నహాయపడుచున్నదనియు. అధిక ఫలమతిని అతికట్టుచున్నదనియు. మీకు మంచి ప్రతిఫలము నిచ్చుచున్నదనియు మీరు తెలిసికొని తృప్తిపొందుదురుగాక!

ఈ ఋణమును కొనుటకు మీ బ్యాంకర్లకు లేక బ్రోకరులు, కంపెనీలు, పుదాసు, ఢిల్లీ, కాన్పూరులోనుండు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో లేక యే గవర్నమెంటు ట్రెజరీలోనైనను దరఖాస్తు పెట్టుకొనుడు.

AAA 224

డబ్బునుకూడబెట్టి అప్పుగానీయండి

నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చే

1959-61వ సం॥ల

రెండవ విక్టరీ

ఋణమును కొనుడు

గవర్నమెంటు ఆఫ్ ఇండియా సైనాన్సు డిపార్టుమెంటువారిచే జారీచేయబడినది.

రాష్ట్ర ఎరుకుల మహాసభ

సర్కారు అశ్రద్ధకు అసమ్మతి తీర్మానము

తిరాల, జూలై 26:—

ఆంధ్రరాష్ట్ర ఎరుకుల మహాసభ మూడవది రామనగరంలో చెన్నెలకంటి రాఘవయ్యగారి అధ్యక్షతన జరిగినది. వావిలాల గోపాలకృష్ణయ్యగారు సభను ప్రారంభించారు. వి. పురుషోత్తమగారు స్వాగతమిచ్చిన మీదట కార్యదర్శి రామేశం నాగయ్యగారు నివేదిక వినిపించారు. సభకు రాజాలని వారు పంపించిన సందేశాలు చదివారు. ఎరుకులసంఘాభివృద్ధి, కర్తవ్యములను గురించి నేతి వేంకటాచలపతిరావు, ఊటుకూరి ఉపేంద్రనుష్ఠ, నూతలపాటి జోసెఫ్, సి. యల్. నారాయణ, అడుసుమల్లి శ్రీనివాసరావు మున్నగువారు ఉపన్యసించారు. ఆదివాసుల విషయమై సర్కారువారు నిర్లక్ష్యం చేస్తున్నందుకు సభవారు అసమ్మతి తెలుపుచూ వంటనే వారి చాక్కలు వదుకులవిషయమై శ్రద్ధచేయవలెనని తీర్మానించారు. ఇంకా తీర్మానాలు చేశారు. సి. టి. మూట్టు రద్దుకావలెను. యెరుకుల బాలబాలికలకు విద్యార్థి వసతి గృహము కావలెను. ఆదివాసుల కృషికై ధర్మకర్తలు పాపా, గాంధీజీచేస్తున్న సేవకు వారల నభినందించి కార్యదర్శి నాగయ్యగారి కృషికి ప్రశంసించారు. రాజకీయ బందీలను విడిచి జాతీయ ప్రభుత్వం స్థాపించగోరినారు.

దేవరకొండ హనుమంతరావుగారిని అధ్యక్షులుగను, సి. నాగభూషణం, కంపాపున్నయ్యగార్లను ఉపాధ్యక్షులుగను, రామేశం నాగయ్యగారిని ప్రధాన కార్యదర్శిగను మరి 25 మందిని సభ్యులుగను కొత్త సాలీనా కార్యసంఘమును యెన్నుకొన్నారు.

రాడెపా తీర్మానాలు

జిన్నా స్తోత్రం

కాకినాడ, జూలై 26: నిన్నటి సమావేశము భగ్నమైనందుకు సంతసిస్తూనూ, జిన్నా నైజఖరిని అభినందిస్తూనూ ఆంధ్ర రాడికల్ డెమొక్రటిక్ పార్టీ 4-వ సభ రెండో రోజు సమావేశంలో తీర్మానించారు. బి. యన్. హరిగారు ప్రతిపాదించగా యం. వి. శాస్త్రిగారు బలపరచిన యీ తీర్మానం గురించి అనిల్ బానర్జీగారు ఉపన్యసించారు. ఇంతలో ప్రజలు శక్తిని వృద్ధి చేసుకోవాలనీ, యం. యన్. రాయిగారు వ్రాసి పెట్టిన రాజ్యాంగము, ప్రజా ప్రణాళిక అనేవి ప్రధానంగా పెట్టుకొని ప్రచారంచేసి ప్రజలను కూడగట్టుకు వచ్చి రాడెపార్టీ ఎన్నికలకు సిద్ధపడవలెనని యీ తీర్మానంలో వ్రాశారు. ఇంకా తీర్మానాలలో వయస్సులకు సమాన హక్కు ఇవ్వాలనీ, రాడెపావాళ్లు చెప్పినట్లు ప్రజా పరిషత్తులు, ప్రజా సమితులు పెట్టాలని, సర్వతోముఖ సహకారసంఘాలు ఏర్పరచాలనీ ప్రస్తావించారు.

సభాధ్యక్షులు కె. కె. సింహగారు అంత్యోపన్యాసం చేశారు. డి. వి. కృష్ణశాస్త్రిగారి వందన వాచకంతో సభ ముగిసినది.

యలమంచిలి కిసాన్ కాంగ్రెసు

యలమంచిలి తాలూకా కిసాన్ కాంగ్రెసు మహాసభ కె. ఎస్. తిలక్‌గారి అధ్యక్షతను గుంటపల్లిలో జూలై 23 న జరిగింది. పైను కాంగ్రెసుసభ్యులందరూ జాతీయ కాంగ్రెసుసభ్యులుగా చేరాలని అధ్యక్షులు చెప్పినారు. త్రిపురాన హరిహరరావుగారు, గాంధీజీ నిర్మాణ కార్యక్రమంలో 14 సూత్రాలను అమలుజరిపిన నాడే భారత కర్షకునకు ఆర్థిక సాంఘిక నైతికాభివృద్ధి కలుగుతుందని చెప్పారు. రాష్ట్ర జగన్నాథరావు కొక రాధాకృష్ణమూర్తి త్రిపురాన రాఘవదాసుగార్లు మాట్లాడారు. ప్రకాశంపంతులుగారి సన్మార నిధికి సభలో సొమ్ము వసూలు చేశారు. పెలిమర్ల విజయ రామారావుగారు అధ్యక్షులుగానూ, తోట చిట్టిబ్బాయిగారు కార్యదర్శిగానూ కార్యవర్గం ఎన్నికలు జరిగినవి. ప్రస్తుతపు జమీందారీలోని శిష్టవసూలు విధానం రైతులకు కష్టం కలిగిస్తున్నదనీ, ఏ విధమైన ఫలసాయమూ రానిదశలో లాంటి పన్ను వాయిదాలు కట్టాలనే నిర్బంధాన్ని సభవారు ఖండించారు. గవర్నమెంటు రైతు వారిపన్ను విధానాన్ని అమలు పరచాలని శ్రీరాజీవారిని కోరారు.

కలరా

పరసారావుపేటకు దగ్గరఉన్న లింగంగుంట గ్రామాల్లో యిటీవల కలరా 10 మందికి సోకినది. 8 గురు మరణించారు. నాలుగైదు రోజులనుంచీ తగ్గింది.

ఆంధ్ర విద్యాలయం సెనేట్

నూజివీడు, జూలై 28. మామిడిపూడి వేంకటరంగయ్యగారిస్థానే ఖాళీ పడిన ఆంధ్రవిద్యాలయ సెనేట్ రిజిస్ట్రరు పట్టభద్రులస్థానమునకు యర్రాగుడి మాధవరావుగారు ఆధ్యక్షులుగా నామినేషన్ దాఖలుచేశారు.

పట్టణ వార్తలు

మదరాసు నిరోజర్లకు జాబితా ప్రకటనకూర్చి పంచుటకు 31 వ తేదీన సభాసభ్యులందరినీ కాంగ్రెసు ప్రధానకుల బహిరంగ జరుగుచున్నది.

కడపజిల్లానుండి మదరాసు శాసనసభ ప్రతినిధి డి. రామసుబ్బారెడ్డిగారిస్థానానికి ఎన్నికను ప్రభుత్వం వారు యిపుడు జరుపరు.

ఉద్యోగుల మార్పులు

యు. ఆనందరావుగారు, మదరాసు వరదల నివారణ డివిజనుకు ఎగ్జిక్యూటివు ఇంజనీరుగాను,

రావు సాహెబ్ సి. వి. ఎస్. నరసింహరావుగారు తాడేపల్లిగూడెం ఏరోడ్రోమ్‌నకు, కె. ఆచార్యులుగారు గోదావరి డివిజనుకి, వి. వి. ఆబ్రహాంగారు ఫీల్డు రోడ్డు డివిజనుకి ఎగ్జిక్యూటివు ఇంజనీర్లుగ నియమించబడిరి.

కొత్త అడ్వొకేట్లు

నెల్లూరు, జూలై 30. ఎస్. ఆర్. రామమూర్తి వి. పథాని ఎం. అప్పల నర్సయ్యశర్మ ఆర్. కృష్ణమూర్తి వి. రామచంద్రరావు ఎన్. వి. నారాయణమూర్తి ఆర్. పురుషోత్తం, యం. నాగమాణిక్యంగారలు నేడు మదరాసు హైకోర్టు అడ్వొకేట్లుగా చేర్చుకొనబడిరి.

నల్లమందును దొంగతనముగా తెచ్చినందుకు అరెస్టు

మదరాసు, జూలై 29 నిన్న సాయంత్రం గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెసులో ఒక 73 యేండ్ల ఉత్తరదేశపు మహమ్మదీయుడు 30 శేర్లు అనగా సుమారు రూ 10 వేల విలువగల నల్లమందును గ్రామోఫోను పెట్టె, రైలుకూజా సూట్‌కేసులలో రహస్యంగా దాచి తెచ్చినందుకు అరెస్టు చేయబడి రిమాండులో నుంచబడియున్నాడు.

మదరాసు రేడియో

ఆగస్టు 1 బుధవారం!

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8.30: సా॥ 6-0 వి. కృష్ణస్వామి (నాగస్వరం) మ॥ 1-0 సా॥ 5-30 పి. వి. సుబ్రహ్మణ్య అయ్యర్ మ॥ 2-10: పి. యస్. కృష్ణన్ మ॥ 2-50 అన్నపూర్ణ సుబ్రహ్మణ్యం సా॥ 7-15 రా॥ 8-15 కే. శంకరి అమ్మాళ్ రా॥ 10-0 టాకీల రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-0 పుస్తకసమీక్ష (యం. రామానుజరావు నాయుడు) 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 రా॥ 8-30 టి. ఆర్. కృష్ణమూర్తి అయ్యర్ (ఫిడేలు) 6-0 పి. కే. రాధామణి రా॥ పి. వి. గణేశమిశ్ర రా॥ 10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 31:

వేరుసెనగ; (531 పౌ॥ రా॥ 1-కి ఎక్సుకోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెషిన్‌వన్ డిలో ఆప్షనుకై 76-0-0, 77-0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంటి) 1-కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో సహా) రు. 166-0-0 పెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1-కి 20-12-9 కొప్పరి కాయలు (పిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంటి 195-0-0 వత్కెర: కాన్పురు 52-6-1 53-0-4.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరను 1-కి (బ్లర్లధర) 53-12-0 పెట్టా బంగారు తులం 78 12-0. వీసువెండి తులము 100-కి (రేడి) 137-8-0 తులం వెండి 1-కి 1-6-6.

లండన్ వెండి మార్కెటు

లండన్, జూలై 31.

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	25½	25½
వాయిదా	25½	25½

బంగారు

సున్నితమైన బంగారుకడ్డీలు పౌను 1-కి

హాజరు	పౌ. 8-12-3	పౌ 8-12-3.

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, జూలై 30.

వేరుసెనగలు కొరోమాండల్ పప్పు — ఇండియా. తూర్పుకోస్తా నరుకు టన్ను 1 కి నామకరం

	నిన్నటిధర	నేటి ధర
	పౌ. 36-0-0	పౌ. 36-0-0

డిటో పశ్చిమకోస్తా నరుకు టన్ను 1 కి నామకరం

	పౌ. 36-0-0	పౌ 36-0-0.

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, జూలై 30

న్యూయార్కు దూది: అక్టోబరు 22 86/22 86 డిసెంబరు 22.89 / 22.89 జనవరి 22 86 / 22 86 మార్చి 22.87 / 22.87 మే 22 86/ 22 86 జూలై 22.63/22.63 అక్టోబరు 22 10/ 22 10 డిసెంబరు 22.08 / 22.10.

బిడ్డింగ్ హాజరు	23.29
అక్టోబరు (గరిష్టధర)	22 87
(కనిష్టధర)	22 81

అక్టోబరు వాయిదా ధరలు

నిలప్రారంభం పెం	22 83
నేటి ముగింపు పెం	22.86

"శరత్ చంద్రబోసును విడుదల చేయండి"

అఖిలభారత బెంగాలు ఛాంబరు సభ్యులు

కలకత్తా, జూలై 30 ప్రత్యేక కార్మికపక్షం నిలిచినందుకు పదముగురు బెంగాలీ శాసనసభ్యులు, ఒక ఎం. ఎల్. సి. (బెంగాలీ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీకి నాయకుడు) ప్రధాని అట్లీకి తమ అసంతృప్తిని తెలియజేస్తూ, బెంగాలు నాయకుడైన శరత్ చంద్రబోసుగారినీ, మిగతా రాజకీయ ఖైదీలను తక్షణమే విడుదల చేయవలసిందనీ కోరారు.

నోటీసు

ఇందువలన సకల జనులకు తెలియ

జెయ్యర్ మేనురగా మాతండ్రి గోళ్లగ్రామం కుటుంబ అనుమతిపూర్వకు నేనున్న మా అక్క మల్లక్క యిద్దరు భర్తలను. మా తండ్రి గతించిన తరువాత మా తండ్రి స్థిరచరాస్తులు మా యిద్దరు అక్కచెల్లెండ్రు పేరా పట్టా అయి యుండెను. మా అక్క భర్త మూలేటి యల్లప్ప చనిపోయెను. తరువాత మాగోళ్ల గ్రామంలోని రుబ్బ పోబయ్య ఆమె గతించిన తరువాత మోసకారణంతో ఆమె తాలూకు ఆస్తిని తనపేరా పట్టా చేయించుకొన్నాడు. పోతి మా అక్కకు పిల్లక్కకు మనిసంతతి కాని ఆడసంతతి కాని లేదు. మా అక్క తదనంతరం ఆమె భాగపు స్థిరాస్తులు యావస్తు నాకు చెందవలసినదే కాని రుబ్బ పోబయ్యకు యేలాటి హక్కు లేదు. కాబట్టి పరు ఆస్తులు యింతకుముందు ఆయన, దానవిక్రయాది మొదలగు చర్యలవలన అన్యాక్రాంతము చేసి యుండిన యిసమును చేయబోయిన కొల్లగినవికావు. కాబట్టి యెవరైనను యీ నోటీసుకు విరుద్ధముగా పరరు రుబ్బ పోబయ్యతో ఆయన దానవిక్రయాదులవలన ఆస్తులు తీసుకొనియుండిన యిసమును తీసుకొనుటకు యత్నపడిన నేను చట్టప్రకారముగా చేయబోవు సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులు అవుటయేకాకుండ నాకు అర్యోన్నట్టపరిహారము అచ్చుకొనుటకు బాధ్యులుగా వుండగలరని యీ నోటీసు మూలకముగా సర్వులకు తెలియజేయుచు మయినది. కుటుంబ అనుమతిప్రకారం

నరసమ్మ విశాని.

గోళ్లగ్రామం, కళ్యాణదుర్గం తాలూకా. అనంతపురం జిల్లా.

ఘనసారచందిని

ఎరుపు, పసిమి, తెలుపుగల రగలు, మూత్రపుమంట, శీఘ్ర కుసుమవ్యాధులకు పత్రాయుధం. అనుపానమునకు చందిని అత్తరునకో రెట్టు ఉ 2-8 పోస్టేజి 0-10-0. పి. శి. ఏ. అండ్ కంపెనీ, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

ఈఅద్భుతమైనద్రవఔషధాన్ని మీ చర్మ వ్యాధులకు వాడి చూడండి

మీ కెమిస్టులవద్దను బజారులోను దొరుకును.

D.D.D. PRESCRIPTION

డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

కుష్ఠు, బొల్లి

వగైరా మేహవ్రణము, సెగ, నవాయి వ్యాధులకు. గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి. ప్రొప్రయిటరు. వి. రెడ్డిఅండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

ఉచితము

మా విశాలకాలంలో పెట్టుబడి యేమీ లేకుండా నెలకు రు. 100/- మొదలు రు. 600 వరకు సంపాదించుకోవచ్చును. కష్టంలేదు, రహస్యం లేదు. మేకు వేలమంది లాభమొందినారు. న్యూగోల్డు 4 జతల ఫ్యాన్సీ గాజులు, బొంబాయి ఫ్యాషన్ ఒక ఉంగరం, బాకెటులో ఒకగొలుసు, ఒకజత నెలిపోసులు కాంపెల్సు కలిగిన ఒకకెట్టుకు వ్రాయండి. పవిత్రమైన క్యాటలాగు, పూర్తివివరాలు వుచితం. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

A. N. G. COMPANY
P. B. 61 (A.P.M.) Lahore 2(2-150)



మీరు, కావలసిన వైసు హల్లక్లు, పిండి మిషనులు, పీకాయ మిషనులు పంపు సెట్లు వీటికి సంబంధించిన యితర స్పేర్ సామానులు, బెల్టు గు, పుల్లీ తదితర మెషినరీ సామానులకు మాకు వ్రాయండి.

ది పాపులర్ మిల్లు స్టోర్సు,

5, సెంబుదాస్ వీధి,

జి. టి. మదరాసు.

విమెన్స్ రాయల్ ఇండియన్ నేవల్ సర్వీస్‌వారు ఇప్పుడు ధరించేది గౌరవ చిహ్నమైన బేడ్జి. ఈ స్త్రీలు నౌకా శాఖకి (నేవీకి) సహాయం చేస్తున్నారు; ప్రతిఫలంగా నౌకాశాఖ వారిని ఆదరిస్తోంది. యుద్ధానంతరము వారికి అమూల్యోపయోగకరంగా ఉండే జ్ఞానాన్ని వారికి ప్రసాదించి, స్వతంత్ర స్త్రీలుగా వుండవలసి నేర్పుతుంది. వాణిజ్యంలో కాని, పరిశ్రమలలోకాని, వ్యత్తులలోకాని, వారు తమ ఉచిత స్థానాన్ని ఆక్రమించుకోవానికి ఈ అభ్యాసం వారికి ఒక నూతన శక్తిని ఇస్తుంది. విజ్ఞానవంతులైన ఈ స్త్రీలలో నీవుకూడ చేరవచ్చును. డబ్ల్యు. ఆర్. ఐ. ఎన్. ఎస్. లో ఉద్యోగాన్ని గురించి ఈ క్రింది చిరునామాల డబ్ల్యు. ఎ. సి. (1) రెక్రూటింగ్ ఆఫీసర్‌లని ఎవరినేనా అడుగుటకే తెలుస్తుంది. లేదా స్వయంగా డబ్ల్యు. ఆర్. ఐ. ఎన్. ఎస్. యూనిట్ కమేండర్‌కి కాని, ఏ (పోర్టు) రేవు పట్టణంలోని నేవల్ ఆఫీసర్ ఇన్‌ఛార్జికి కాని దరఖాస్తు పెట్టుకోవచ్చును.

డి. టి. ఆర్. ఓ., డబ్ల్యు. ఏ. సి. (1) తుర్బాన్ రోడ్, బెంగుళూరు.
ఎ. టి. ఆర్. ఓ., డబ్ల్యు. ఏ. సి. (1) 8/18, మౌంటు రోడ్, మదరాసు.
ఎ. టి. ఆర్. ఓ., డబ్ల్యు. ఏ. సి. (1) C/o అసిస్టెంటు టెక్నికల్ రిక్రూటింగు ఆఫీసరు, భారత్ బిల్డింగు, రైల్వే స్టేషను రోడ్, తిరువేంద్రం.
డి. ఎ. టి. ఆర్. ఓ., డబ్ల్యు. ఏ. సి. (1) C/o అసిస్టెంటు టెక్నికల్ రిక్రూటింగు ఆఫీసర్, అవనాశిరోడ్ కోయంబత్తూరు.
డి. ఎ. టి. ఆర్. ఓ., డబ్ల్యు. ఏ. సి. (1) C/o అసిస్టెంటు టెక్నికల్ రిక్రూటింగు ఆఫీసరు, మౌంటు రోడ్, తిరుచినాపల్లి.

WRINS

చేరండి

విమెన్స్ రాయల్ ఇండియన్ నేవల్ సర్వీస్

విమెన్స్ ఆక్షిలియరి కోర్ (ఇండియా)

AAA 392

ఎంతనేర్చిన, ఎంతజూచిన, ఎంతవారలైన, గ్రహచారమును తొలగించుకోలేరు.

మానవరత్న ఉంగరము లేక, పతకము

ధరించినయెడల, నవగ్రహములు మేలుచేయుచుకు!

పాపగ్రహదోష, భూత, ప్రేత, పిశాచ, మోహినీబాధలను తొలగించుకు. తీరని కర్మవ్యాధులను నిర్మూలములుచేయును! శాస్త్రసమ్మతము— మొదటి అంశమునకు చేరిన మణి!

సవరకోబంగారాతో, వజ్ర, వైడూర్య, మరకత, మాణిక్య, గోమేధిక, పుష్యరాగ, ముత్యాలు, ప్రవాళ, నీలబులను 9 రత్నములచే చెక్కబడినవి! **(ధర రూ. 60)**

మణి, మంత్రం, ఔషధము,

ప్రతిరోజూ వుంగరమును ధరించి, స్నానము చేసినయెడల, గంగాస్నాన ఫలంప్రదం!

బాలారిష్ట దోషధ్వంసకి

పసిపిల్లలు 12 యేండ్లు వయస్సులోగా వివిధ వ్యాధులకు లోనై, మరణించెదరు. అందుకు యీ వుంగరము రక్షవంటిది. రోగములను తొలగించి ఆయురారోగ్యమును ఇచ్చి బలవంతులను చేయును!

జగన్నాథ్స

జ్వాలరి యెర్ చేంజి. పీమరకములు. బంగారు, నగలవర్తకులు.

నవరత్నవుంగరమును ధరించిన వారికి ఆయురారోగ్య, అష్టఐశ్వర్యములను ఇచ్చి, తళతళమని మెరయుచుండును.

Proprs:- **ఉమ్మిడి జగన్నాథంశెట్టి & సన్స్,** మేస్పైపు-236, పైనాబజారు రోడ్డు, జి. టి. మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.